



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: HYDERABAD | సంపుటి: 10 | సంచిక: 18 | మంగళవారం, 13 మే, 2025 | ఎడిటర్: బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు: 06 | వెల: 3 రూ/-

## ఇంతకీ మీరు రెడ్లా? ముదిరాజులా?




- ఈటలకు మహేశ్‌గౌడ్ సూటి ప్రశ్న
- ఆర్థిక శాఖ మంత్రిగా ఈటల ఉన్నప్పుడు తెలంగాణ ఆర్థికంగా దివాలా తీసిందని, హైడ్రా గురించి మాట్లాడే ఈటల దేవాదాయ శాఖ భూములను కబ్జా చేశారన్న కేసు ఉన్న విషయం మర్చిపోయారా?
- ధనిక రాష్ట్రమైన తెలంగాణ దివాలా తీయడానికి కారణమైన కేసీఆర్ అలీబాబా చోరీన్ లో ఈటల ఒకరని విమర్శించారు
- బీజేపీ ఇమడలేక..సీఎంపై విమర్శలు

# హైదరాబాద్‌లో మరికొన్ని ప్రపంచ ఈవెంట్లకు ప్లాన్ చేస్తున్నాం

## గ్లోబల్ హబ్‌గా హైదరాబాద్

- హైదరాబాద్ మహా నగరంలో మిస్ వరల్డ్ వంటి ప్రపంచ స్థాయి ఈవెంట్‌లు జరగటం గర్వకారణం
- తెలంగాణ ఆర్థికాభివృద్ధి, పెట్టుబడుల్లో దేశంలోనే అగ్రస్థానంలో ఉందని చెప్పారు.
- మహిళలు, యువత సాధికారతకు ప్రభుత్వం కృషి చేస్తోందని
- హైదరాబాద్‌ను గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతామని తెలిపారు.
- రైజింగ్ తెలంగాణ' ద్వారా ఆర్థికాభివృద్ధి, పెట్టుబడులు, ఉద్యోగాలు, మౌలిక సదుపాయాలు, సంక్షేమం సమతుల్యంగా కొనసాగుతోందని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి



హైదరాబాద్ నగరం ప్రపంచ స్థాయి కార్యక్రమాలకు వేదికగా మారుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నానక్‌రామ్‌గూడలో సోనాటా సాఫ్ట్‌వేర్ కొత్త క్యాంపస్‌ను ప్రారంభించిన సీఎం.. ఆ తర్వాత నిర్వహించిన సభలో మాట్లాడారు. మిస్ వరల్డ్ వంటి గొప్ప ఈవెంట్‌ను హైదరాబాద్ నగరంలో నిర్వహించడం గర్వకారణమన్నారు.

## 10 వేల మంది ఉద్యోగులను తొలగిస్తున్న జపాన్

- పానసోనిక్‌లో వేలాదిగా ఉద్యోగాలకు మంగళం
- ఒక్క జపాన్ లోనే 5 వేల మంది ఉద్యోగుల తొలగింపు
- 2029 నాటికి 2.1 బిలియన్ డాలర్ల అదనపు లాభమే లక్ష్యం




ప్రముఖ జపనీస్ ఎలక్ట్రానిక్స్ దిగ్గజం పానాసోనిక్ హెూల్డింగ్స్ సంచలన నిర్ణయం తీసుకుంది. ప్రపంచవ్యాప్తంగా తమ సంస్థలో పనిచేస్తున్న వారిలో సుమారు 10,000 మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు (లేఆఫ్) ప్రకటించింది. కంపెనీ లాభదాయకతను పెంచుకోవడం, కార్యకలాపాలను మరింత క్రమబద్ధీకరించడమే లక్ష్యంగా ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇది సంస్థ మొత్తం ఉద్యోగులలో (సుమారు 2,30,000 మంది) దాదాపు 4 శాతానికి సమానం.


## వచ్చే 2 రోజుల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు

- వచ్చే 24 గంటల్లో నికోబార్ దీవుల్లో విస్తృతంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.
- నికోబార్ దీవులలోని కొన్ని ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.
- తెలంగాణలోని 19 జిల్లాలకు ఎల్లో అలెర్ట్..
- అక్కడక్కడ గంటకు 30 నుండి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో కూడిన మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది.



# అందుబాటులోకి మరో ప్రభుత్వాసుపత్రి

- హైదరాబాద్‌లో జూన్ 2న సనత్‌నగర్ టిమ్స్ ఆసుపత్రి ప్రారంభం
- దీంతో గాంధీ, ఉస్మానియా, నిమ్స్ ఆసుపత్రులపై రోగుల తాకిడి తగ్గే అవకాశం
- తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఓపీ సేవలు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులు ఆలోచిస్తున్నట్లు సమాచారం.
- మరోవైపు అల్వాల్, కొత్తపేట టిమ్స్ ఆసుపత్రుల నిర్మాణాలు కూడా త్వరలోనే పూర్తి కానున్నాయి.
- అత్యాధునిక సదుపాయాలతో ప్రపంచ స్థాయి వైద్య సేవలు అందించనున్నారు.




## ఉగ్రవాదంపై ప్రపంచానికి భారత్ వైఖరి స్పష్టమైందన్న రాజ్‌నాథ్ సింగ్

- ప్రధాని మోదీ ఉగ్రవాద వ్యతిరేక ప్రసంగానికి రాజకీయ నేతల స్పందన
- 'ఆపరేషన్ సిందూర్' ద్వారా శత్రువులకు స్పష్టమైన హెచ్చరిక అని అమిత్ షా వెల్లడి
- ఉగ్ర పోరులో ప్రధానికి మద్దతు, పాక్‌ను ఉగ్రదేశంగా ప్రకటించాలని సిబల్ సూచన



# నాపై కొందరు కావాలనే దుష్ప్రచారం

- సమయం వచ్చినప్పుడు వివరాలు వెల్లడిస్తా
- అనవసరంగా రెచ్చగొట్టొద్దు
- పార్టీ బలోపేతం కోసమే పనిచేస్తున్నాని.. సామాజిక తెలంగాణ అంశాన్ని ప్రజల అభిప్రాయాల మేరకే ప్రస్తావించానని చెప్పారు.
- తనను రెచ్చగొట్ట వద్దని.. రెచ్చగొడితే మరింత గట్టిగా స్పందిస్తానని హెచ్చరించారు.
- ఆమె చేసిన ఈ కామెంట్స్ బీఆర్ఎస్‌లో అంతర్గత చర్చకు దారితీశాయి.




## మండే ఎండలతో జాగ్రత్త..!

- తెలంగాణలో మండుతున్న ఎండలు
- పలు ప్రాంతాల్లో రికార్డ్ స్థాయి ఉష్ణోగ్రతలు
- వడదెబ్బతో పిట్టల్లా రాలిపోతున్న ప్రజలు
- పిల్లలు, వృద్ధులు వడదెబ్బకు త్వరగా గురయ్యే అవకాశం




# కాంగ్రెస్ ఇన్‌చార్జి ఎవరు?



- రేసులో వెలిచాల, అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి
- అసంతృప్తిలో పాత కాంగ్రెస్ నేతలు
- పారాచూట్ నేతలకు పదవులా.. అంటూ ఆగ్రహం
- గాంధీభవన్‌కు వెళ్లేందుకు ఏర్పాట్లు
- 'పురుమల్ల' సస్పెన్షన్‌తో..
- ఎవరికి వారే ప్రయత్నాలు
- జిల్లా రాజకీయాల్లో కీలకం

కరీంనగర్:
జిల్లా రాజకీయాలకు కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గం కీలక కేంద్రం. అన్ని పార్టీల రాజకీయాలకు ఇదే కేంద్రబిందువై ముందుకు నడిపిస్తుంది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఇక్కడ ఇన్‌చార్జి లేకుండా పోయాడు. కాంగ్రెస్‌కు జిల్లా అధ్యక్షుడిని నియమించడంలో పార్టీ అధిష్ఠానం కొద్ది నెలలుగా తర్జనభర్జన పడుతున్నది. ఇప్పుడు నియోజకవర్గానికి కూడా ఇన్‌చార్జి లేకుండా పోయాడు.

## యూత్ ఫర్ సేవా స్వచ్ఛంద సంస్థ కాలేజీ టీం ఆధ్వర్యంలో- పక్షులకు నీటి తొట్టెలు ఏర్పాట్లు

**– పజలు పర్యావరణంతో మమేకమై జీవవైవిధ్యాన్ని పెంపొందించుకోవాలి.!**







వనస్థలిపురం వార్త మిర్రర్ ప్రతినిధి: వనస్థలిపురంలోని రైతు బజార్ దగ్గరలో గల హెచ్ఎండిఏ పార్కులో ఎండాకాలంలో పక్షుల దాహార్తి (బర్డ్ ఫీడింగ్ బౌల్ ) తీర్చడానికి మట్టి గిన్నెలు/నీటి గిన్నెలు (సుమారు 30 )ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సందర్భంగా కళాశాలలోని విద్యార్థులు పార్కుకి విచ్చేసి మట్టి గిన్నెలకు తాడు సహాయంతో కలిపి వాటిని పార్క్ లోని చెట్లకు వేలాడదీయడం జరిగింది ,ప్రజలు వీలైనంతవరకు పరిసర ప్రాంతాల్లో ఉన్న చెట్లకు నీటి తొట్టెలు కట్టే ప్రయత్నం చేయాలని ఈ విధంగాఈ ప్రజలు పర్యావరణం తో మమేకం కావాలని జీవవైవిద్యాన్ని పెంపొందించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ ఫర్ సేవ హైదరాబాద్ కళాశాలల ప్రతినిధీ కల్లేట్ల అరుణ్ సాగర్ , క్లస్టర్ కోఆర్డినేటర్ చరణ్ ప్రసాద్ కళాశాల వాలంటీర్ లు హర్షిని,రియా,శరణ్య ,కీర్తన ,మనీష్ ,దిశా,ప్రాచి,స్తుతి,ప్రిష ,తేజు,అంబదాస్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ నీరా"కు మిస్ వరల్డ్ ముద్దుగుమ్మలు ఫిదా.?

**– కొబ్బరి నీళ్లలా బలే ఉన్నాయన్న అందాల భామలు.!**



హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి : తెలంగాణ సంప్రదాయంలో ఒకటి నీరా(తాటి కల్లు). తాటి, ఈత చెట్టు నుంచి నీరాను సేకరిస్తారు. చూడ్డానికి కొబ్బరి నీళ్లలాగే ఉన్నా. తాగే కొద్దీ తెగ నచ్చేస్తుంది అదే నీరా స్పెషల్. హైదరాబాద్ లోని నెక్లెస్ రోడ్డులో నీరా కేఫ్ కూడా ఏర్పాటు చేసింది రాష్ట్ర ప్రభుత్వం. ఇది ఉదయం 10 నుంచి రాత్రి 10 వరకు ఓపెన్ ఉంటుంది.అయితే తాజాగా తెలంగాణ రాష్ట్రంలో మిస్ వరల్డ్ పోటీలు ఘనంగా ప్రారంభమైన విషయం తెలిసిందే. సీఎం రేవంత్ రెడ్డి అట్టహాసంగా ఈ కార్యక్రమాలను ఆవిష్కరించారు. ఈ నెలాఖరు వరకు జరిగే మిస్ వరల్డ్ పోటీల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది తెలంగాణ ప్రభుత్వం. ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉన్న ఈ పోటీల ద్వారా వరల్డ్ వైడ్ గా హైదరాబాద్ నగరానికి ఒక ప్రత్యేక గుర్తింపు లభిస్తుంది. అంతేకాక తెలంగాణ పర్యాటక రంగానికి కూడా ఈ పోటీలు ఎంతో ఉపయోగపడతాయి. రాష్ట్రంలో పెట్టుబడులు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి. అలాగే తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, పర్యాటక ప్రదేశాలు ప్రపంచవ్యాప్తంగా పరిచయం అవుతాయని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. మిస్ వరల్డ్ వేడుకలకు హాజరైన ముద్దుగుమ్మలు తెలంగాణ సాంప్రదాయమైన నీరాకల్లు లో తాగారు తెలంగాణ చెందిన ఈ తాటికల్లును సేవించి "వావ్" అన్నారు దీని రుచికి ఫీదా అయ్యారు తెలంగాణ నిరా..కల్లు చాలా అద్భుతంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు

## భూపతిపూర్ లో అంగరంగ వైభవంగా వేంకటేశ్వర కళ్యాణం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 12: జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ లో శ్రీ శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం రోజున శ్రీ వేంకటేశ్వర కళ్యాణాన్ని ఆలయ అర్చకులు తిరునగరి వెంకట గోపాల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అలాగే రేపు అనగా మంగళవారం జాతర, అన్నదానం సాయంత్రం రథోత్సవ కార్యక్రమాలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రామకృష్ణ, శ్రీధర్, తాజా మాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, వైస్ యంపిపి యాచమనేని మహేశ్వర్ రావు, గుర్రం మహేందర్ గౌడ్, జాతర నిర్వాహకులు నూకల గంగాధర్, బోగ రాజశేఖర్, వంశీ మరియు గ్రామ యువత, భక్తులు పాల్గొన్నారు.

## 6 గ్యారంటీల హామీలు అమలుచేయడం లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**– బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మటుకులోజు దయాకర్ చారి**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : కెసిఆర్ కంటే ఎక్కువ అభివృద్ధి సంక్షేమ పథకాలు ఇస్తారని మార్పు ఇచ్చారు కాంగ్రెస్ నాయకులు 6 గ్యారంటీలు వంద రోజులలో అమలు చేస్తామని గల్లి గల్లి తిరిగి ప్రతి మహిళకు ప్రతినెల 2500 ఇస్తామని వృద్ధాప్య పింఛన్లు 4000 ఇస్తామని వికలాంగులకు 6000 ఇస్తామని రైతుబంధు ఎకరాకు 15000 ఇస్తామని కౌలు రైతులకు 15000 ఇస్తామని కూలి రైతులకు 12000 ఇస్తామని రైతు బీమా 6 లక్షలు ఇస్తామని అన్ని వడ్లకు క్వింటాలకు 500 బోనస్ ఇస్తామని కళ్యాణ లక్ష్మికి తులం బంగారం ఇస్తామని సంవత్సరంలోపు 5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తామని సంవత్సరంలోపు 2 లక్షల ఉద్యోగాలు వేస్తామని దళిత బంధువు 12000 ఇస్తామని జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని మెగా డీఎస్సీ 25 వేలు ఇస్తామని నిరుద్యోగ భృతి 4000 ఇస్తామని ప్రతి విద్యార్థినికి ఐదు లక్షల భరోసా కార్డు ఇస్తామని విద్యార్థినీలకు స్కూటీలు ఇస్తామని ప్రజలకు చెప్పారు గ్యారెంటీ ల వలన అధికారంలోకి వచ్చారు ఇప్పుడు ప్రజల నెత్తిలో భస్మాసుర హస్తం పెడుతున్నారు మాటలే తప్ప చేతలు లేకపాయ అభివృద్ధి సంక్షేమం చేయలేక ప్రజలకు మాయమాటలు చెప్పి తప్పించుకుంటున్నారు అని అన్నారు ముట్టుకులోజు దయాకర్ చారి

## గుర్రంగూడలోని సంజీవని వనాన్ని సందర్శించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి...మే 12 : మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రంగూడలో నిర్మితమైన సంజీవని వనంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి దృష్టికి వచ్చాయి. దీనితో, ఆమె ఆకస్మికంగా వనాన్ని సందర్శించి, అక్కడి పరిస్థితిని సమీక్షించారు.ప్రజల నుండి నేరుగా సమాచారం తీసుకున్న ఆమె, వనంలో నెలకొన్న సమస్యలను అధికారులతో చర్చించి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పారిశుద్ధ్యం, పార్క్ నిర్వహణ, వనంలో సౌకర్యాల విషయంలో ప్రజల అభ్యంతరాలను సీరియస్‌గా పరిగణలోకి తీసుకున్నారు. ఈ సందర్శనలో బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, గుర్రం సాయికిరణ్ రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యులు సమైక్య జ్యోతి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో అమ్మాయిలు తగ్గిపోతున్నారు.. కేంద్ర హోంశాఖ తాజా రిపోర్టు వెల్లడి.



మిర్యాలగూడ, మే 12:– (వార్త మిర్రర్): కేంద్ర హోం శాఖ ఆధ్వర్యంలోని జనగణన విభాగం విడుదల చేసిన ఒక రిపోర్టులో షాకింగ్ నిజం వెలుగు చూసింది. తెలంగాణ రాష్ట్రంలో లింగ నిష్పత్తి అంతకంతకూ పెరుగుతోందన్న చేదునిజానికి సంబంధించిన గణాంకాల వెల్లడయ్యాయి. రాష్ట్రంలో ఆడపిల్లల సంఖ్య అంతకంతకూ తగ్గుతోందని వెల్లడైంది. 2019లో ప్రతి వెయ్యి మంది మగ శిశువులకు 953 మంది ఆడ శిశువులు పుడితే.. 2021లో ఆడ శిశువుల సంఖ్య ఆందోళనకర స్థాయికి పడిపోయింది. కేవలం ప్రతి వెయ్యి మంది అబ్బాయిలకు 922 మంది అమ్మాయిలే పుడుతున్న వైనం వెలుగు చూసింది. తెలంగాణ రాష్ట్రంలో జననాల రేటు గ్రామీణ ప్రాంతాల్లో కంటే పట్టణ ప్రాంతాల్లోనే జననాల రేటు ఎక్కువగా ఉన్నట్లు తేలింది. 2021లో గ్రామీణ ప్రాంతాల్లో 1,96,166 మంది పుడితే.. పట్టణ ప్రాంతాల్లో 4,15,485 మంది పుట్టినట్లుగా రిపోర్టు వెల్లడించింది. అదే సమయంలో 2021లో పుట్టిన పిల్లల్లో 3.18 లక్షల మంది మగ శిశువులకు 2.93 లక్షల మంది ఆడ శిశువులు పుట్టినట్లుగా గుర్తించారు. ఇక.. 2021లో కొవిడ్ కారణంగామరణాల సంఖ్య తెలంగాణలో 15.4 శాతం పెరిగిన విషయాన్ని వెల్లడించింది. 2021లో గ్రామీణ ప్రాంతాల్లో 1.08 లక్షల మంది చనిపోతే.. పట్టణ ప్రాంతాల్లో 1.26 లక్షల మంది మరణించారు. 2021లో మొత్తం 2.34 లక్షల మంది చనిపోగా.. అందులో పురుషులు 1.35 లక్షలు కాగా.. మహిళలు 98 వేల మంది ఉన్నారు. నవజాత శిశువుల విషయానికి వస్తే గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే పట్టణ ప్రాంతాల్లోనే ఎక్కువగా చనిపోవటం గమనార్హం. 2021లో మొత్తం 2.34 లక్షల మంది చనిపోతే అందులో 76 శాతం మంది 55 ఏళ్లకు పైబడిన వారు ఉన్నట్లుగా గుర్తించారు.ఇందులో 35–44 ఏళ్ల వయస్కుల్లో 12 వేల మంది, 45–54 మధ్య వయసు వారు 22 వేల మంది.. 55–64 మధ్య వయసున్న వారు 42 వేల మంది.. 65–69 ఏళ్ల మధ్య వయస్కులు 85 వేల మంది.. 70 ఏళ్లు పైబడిన వారిలో 51 వేల మంది మరణించారు. నవజాత శిశు మరణాల్లో మొదటి స్థానం హైదరాబాద్ కాగా.. రెండో స్థానంలో పెద్దపల్లి జిల్లా నిలిచింది.తెలంగాణలో 2021లో మొత్తం 6.11 లక్ష లమంది పుడితే.. ఇందులో అత్యధికంగా హైదరాబాద్ జిల్లాలోనే 95,666 మంది పుట్టగా.. అతి తక్కువగా ములుగు జిల్లాలో 3868 మంది మాత్రమే పిల్లలు పుట్టారు. జననాల విషయంలో హైదరాబాద్ తర్వాత మేడ్చల్.. నిజామాబాద్.. సంగారెడ్డి.. వరంగల్ అర్బన్.. నల్గొండ.. ఖమ్మం జిల్లాలు నిలిచాయి.

## నర్సుల పాత్ర వెలకట్టలేనిది

**– వారి సేవలు మరువలేనివి – మహేష్ యాదవ్**



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : సమాజంలో నర్సుల పాత్ర వెలకట్టలేనిదనీ, వారి సేవలు మరువలేనివనీ రాష్ట్ర బిజెపి మోర్చా నాయకులు బోయిని మహేష్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హఫీజ్ పేట్ డివిజన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ లో అంతర్జాతీయ నర్సుల దినోత్సవ సందర్భంగా బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ మైనార్టీ మోర్చా నాయకులు ఎండీ.సలీం ఆధ్వర్యంలో నర్సులను సన్మానించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ పాల్గొని డాక్టర్లను, నర్సులను సత్కరించారు. వైద్యరంగంలో కీలకమైన నర్సు వృత్తిని అంకిత భావంతో, ప్రాణాలను సైతం లెక్క చేయకుండా ప్రజల ఆరోగ్య రక్షణలో సేవలందిస్తున్న నర్సులందరికీ శతకోటి కృతజ్ఞతలు, వారికి అంతర్జాతీయ నర్సుల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం హాస్పిటల్ ను సందర్శించి పలు సమస్యలను గుర్తించి త్రాగునీటి మరియు శానిటేషన్ సమస్యలను పరిష్కరించారు. అలాగే మిగితా సమస్యలను కూడా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అనూష, బీజేపీ జిల్లా నాయకులు బాబు రెడ్డి, పవన్, దేవేందర్ దాస్, రాజ్ దీప్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణం పూర్తైన ప్రజలకు అందుబాటులోకి రాని భగీరథ ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంక్



వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి...మే 12: మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుర్రంగూడలో, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో మంజూరైన నిధులతో నిర్మితమైన భగీరథ ఓవర్‌హెడ్ వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులను మహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రజల దాహార్తి తీర్చడానికి ముందుచూపుతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో ఓవర్ ట్యాంకులు నిర్మిస్తే ఇప్పటికే నిర్మాణం పూర్తైనప్పటికీ ఇప్పటివరకు ప్రజలకు తాగునీటి సరఫరా ప్రారంభం కాకపోవడం దురదృష్టకరమని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రామిడి రామిరెడ్డి, గుర్రం సాయి కిరణ్ రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు సమైక్య జ్యోతి అశోక్, మరియు పలు అధికారులు గుర్రం గూడా గ్రామానికి చెందిన పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కొండాపూర్ జిల్లా ఆసుపత్రి లో అంతర్జాతీయ నర్సుల దినోత్సవ వేడుకలు




శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : అంతర్జాతీయ నర్సుల దినోత్సవం యొక్క థీమ్ "మన నర్సులు. మన భవిష్యత్తు. నర్సుల పట్ల శ్రద్ధ వహించడం ఆర్థిక వ్యవస్థలను బలపరుస్తుందనీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ జి అనురాగిణి రెడ్డి, అర్ ఎం ఓ డాక్టర్ చంద్రకృష్ణ లు అన్నారు. సోమవారం రోజు అంతర్జాతీయ నర్సుల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రిలోని అన్ని నర్సింగ్ అధికారులు మరియు అన్ని పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు, తరువాత దీపాలు వెలిగించి, ఉత్తమ పనితీరు కనబరిచిన నర్సులను సత్కరించి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## కోదాడ జడ్చర్ల హైవేపై జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి



మిర్యాలగూడ మే 12:– (వార్త మిర్రర్): మిర్యాలగూడ మండలం తుంగపాడు వద్ద నాగార్జునసాగర్ రోడ్డుపై సోమవారం ఉదయం లారీ ఢీ కొట్టగా నాగెల్లి రాములు(80) అనే వృద్ధుడు మరణించారు. త్రిపురారం మండలం కంపాలపల్లి గ్రామానికి చెందిన నాగెల్లి రాములు చెన్నైపాలెం గ్రామంలోని తన మనవరాలు ఇంటికి వెళ్లడం కోసం తుంగపాడు గ్రామంలో ఆటో దిగి రోడ్డు దాటుతుండగా హాలియా వైపు నుండి మిర్యాలగూడ వైపుకు వస్తున్న ఎపి 07 టిహెచ్ 5769 అను నెంబర్ గల లారీ డ్రైవర్ తన లారీని అతివేగంగా జాగ్రత్తగా నడిపి నాగిల్లి రాములును టక్కరి ఇవ్వగా అక్కడికక్కడే కింద పడిపోయి తలకు కాళ్లకు చేతులకు బలమైన గాయాలు అయ్యినవి, వెంటనే చుట్టుపక్కల వారు అతడిని 108 అంబులెన్స్ లో మిర్యాలగూడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తుండగా ఉదయం 11:45 నిమిషాలకు చనిపోయాడనే విషయం మృతుని కుమారుడు నాగెల్లి శ్రీను ఫిర్యాదు చేశారు. మృతదేహానికి స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పోస్టు మార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రూరల్ పోలీసులు తెలిపారు.

## రేపటి నుండి 3 రోజుల పాటు ఘనంగా సాహెబ్ నగర్ త్రినేత్ర ఆంజనేయ స్వామి జాతర ఉత్సవాలు



ఎల్బీనగర్, 12 మే: బి.యన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎంతో ప్రసిద్ధి గాంచిన ప్రాచీన సాహెబ్ నగర్ శ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి వారి జాతర మహోత్సవాలు బుధవారం నుండి కన్నుల పండుగ జరగనున్నాయి. ఈనెల 14 నుంచి 16 వరకు శ్రీ త్రినేత్ర ఆంజనేయ స్వామి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా ప్రతి ఏడు మాదిరిగా ఈ సంవత్సరం కూడా నిర్వహించనున్నట్లు సాహెబ్ నగర్ గ్రామస్తులు తెలిపారు. గత సంవత్సరం నిర్వహించిన విధంగానే ఈ సంవత్సరం కూడ మరింత ఉత్సాహంగా జాతర నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. జాతర మహోత్సవాన్ని గ్రామస్తులు, ఆంజనేయ స్వామి భక్తులు జాతర ఉత్సవాలకు పెద్ద ఎత్తున హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని శ్రీ త్రినేత్ర ఆంజనేయస్వామి వారి జాతర ఉత్సవ కమిటీ వారు కోరారు. మూడు రోజుల పాటు త్రినేత్రం ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో ప్రతి ఏడు నిర్వహించే జాతరకు భక్తుల సౌకర్యార్థం అన్ని ఏర్పాట్లను చేశామని నిర్వాహకులు వెల్లడించారు. 16వ తేదీన ఆలయ ప్రాంగణంలో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించామని ప్రతి ఒక్కరూ హాజరై స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని వారు కోరారు.

## భారత దేశానికి, సైన్యానికి ఎలాంటి హాని కలగకూడదని కనకదుర్గాదేవికి అభిషేకం



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 12: రాయికల్ భారతదేశానికి, దేశ సైనికులకు ఉగ్రవాదులు, శత్రుదేశం నుండి ఎలాంటి హాని కలుగకూడదని, ఎలాంటి ప్రాణాపాయం జరగకుండా భారతదేశం సర్వ శుభములతో విజయకేతనం ఎగురవేయాలని, ఉగ్రవాదులు అంతం కావాలని, దేశ సరిహద్దుల్లోని జవాన్లకు లోకమాత దుర్గాదేవి యొక్క ఆశీస్సులను అందించాలని కోరుతూ...జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని మైతాపూర్ గ్రామ శివారులోని శ్రీగిరి గుట్టపై కొలువుదీరిన శ్రీ కనకదుర్గాదేవి మూలవిరాట్ కు 108 కళాశాలతో పంచామృతాల అభిషేకాన్ని అర్చకులు క్యాషనూరి మఠం జగదీశ్వర్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ.... మహిషాసుర మర్దిని అవతారం ఎత్తి రాక్షసులను అంతమొందించినట్లు అమ్మవారి అనుగ్రహంతో భారత జవాన్లు ముష్కరులను ఏరివేయాలన్నారు. అభిషేకానంతరం అమ్మవారికి మహా నైవేద్యాన్ని సమర్పించి, మంగళహారతి ఇచ్చారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు భూస గంగ మల్లయ్య, సభ్యులు బాలయ్య, లింగారెడ్డి, గంగారం, శ్రీనివాస్, జైపాల్ రెడ్డి, కృష్ణారెడ్డి, తిరుపతి, భక్తులు పాల్గొన్నారు.

## నర్సులు అందించే వైద్య సేవలు వెలకట్టలేనివి..!

**– సూపరిండెంట్ డాక్టర్ వోడ్నాల శశికాంత్ రెడ్డి**



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 12: నిస్వార్థంగా రోగులకు నర్సులు అందించే వైద్య సేవలు వెలకట్టలేనివి అని సూపరిండెంట్ డాక్టర్ వోడ్నాల శశికాంత్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా జగిత్యాల జిల్లా రాయికల్ ప్రభుత్వ ఆసుపత్రి లో విధులు నిర్వహిస్తున్న వైద్య సిబ్బందికి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెమొంటో, సాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నర్సుల ఆప్యాయత రోగిలో మానసిక స్థైర్యాన్ని, సాంత్వన కలిగిస్తుందన్నారు.హౌనర్సుల వృత్తికి గౌరవాన్ని, ఖ్యాతిని తెచ్చిన ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతిని పురస్కరించుకొని అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. ప్రజల ఆరోగ్య సంరక్షణలో నర్సుల కృషి, సేవ అమోఘమని కొనియాడారు. పేషంట్లను సొంత మనిషిలా చూసుకుంటూ.. అవసరమైన చికిత్సలో ఆసరాగా నిలుస్తున్న నర్సులు.. చిరునవ్వుతో,మానవత్వంతో సేవలందించే ప్రతి నర్సులో సేవ గుణం కనిపిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు మచ్చ శేఖర్, మాజీ జడ్ సీలు మ్యాకల రమేష్, బత్తిని భూమయ్య, ప్రధాన కార్యదర్శి కడుకుంట్ల నరేష్, కోశాధికారి కట్ల నర్సయ్య, ఉపాధ్యక్షులు కుర్మ సుదర్శన్ రెడ్డి, లయన్స్ సభ్యులు వాసం ప్రసాద్, ఆడెపు రాంప్రసాద్, బొమ్మకంటి నవీన్, సాంబారు శ్రీనివాస్, డాక్టర్ వోడ్నాల రజిత, డాక్టర్ అనిల్, ల్యాబ్ టెక్నీషియన్ మోసారపు సంతోష్, స్టాఫ్ నర్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ఆరోగ్య హోమము



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి వే 12: జగిత్యాల పట్టణం లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో సప్తమ బ్రహ్మోత్సవములు భాగంగా ఐదవ రోజు సోమవారము ఉదయం 10 గంటలకు ఆరోగ్య హోమము, జరిగినది. ఈ రోజు తో బ్రహ్మోత్సవములు ఘనంగా విజయవంతము గా ముగిసినాయని ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న తెలియజేసారు. ఈ కార్యక్రమము లో అధ్యక్షులు పాల్తెపు శంకర్ బి ఆరుణ, గంగాధర్ – విజయ, వోడ్నాల శ్రీనివాస్, వడ్లగట్ట శంకర్, అర్చకులు చిలుకముక్కు నాగరాజ్, భారతాల రాజసాగర్ పాల్గొన్నారు.

# రొడ్డ అంజయ్య స్ఫూర్తితో భూ ఉద్యమాలను కొనసాగిద్దాం

**– సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి జహంగీర్ పిలుపు**

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 12: అమరజీవి కామ్రేడ్ రొడ్డ అంజయ్య 3వ వర్ధంతి స్ఫూర్తితో పేదలకు ప్రభుత్వ భూములు దక్కేవరకు భూ ఉద్యమాలను కొనసాగిద్దామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు యండి. జహంగీర్ పిలుపునిచ్చారు. సోమవారం రోజున చౌటుప్పల పట్టణంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో కామ్రేడ్ రొడ్డ అంజయ్య 3వ వర్ధంతి సందర్భంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించినారు.అనంతరం సంఘం ఆధ్వర్యంలో " భూమి ఉపాధిహామీ – పాలకుల వైఖరి " పై సదస్సు జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి అధ్యక్షతన జరగగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ నాటి నుండి నేటి వరకు కమ్యూనిస్టు పార్టీల నాయకత్వంలో, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అనేక భూపోరాటాలు కొనసాగాయని ఆ పోరాటాలలో కామ్రేడు రొడ్డ అంజయ్య కూడా కీలక పాత్ర పోషించారని అన్నారు. ఆనాడు భూస్వాముల నుండి భూములు గుంజి పేదలకు భూ పంపిణీ ఎర్రజెండా నాయకత్వంలో చేశామని గుర్తు చేశారు. నేటి పాలకులు మళ్లీ భూములను పరిశ్రమల పేరుతో, వెంచర్ల పేరుతో, వ్యవసాయ క్షేత్రాల పేరుతో, తోటల పేరుతో వందలాది ఎకరాల భూములను పోగు చేసుకుంటున్నారని విమర్శించారు. పంటలు పండించి ప్రజల జీవనోపాధికి ఉపయోగపడవలసిన భూములను వందల ఎకరాలు పడవ పెడుతున్నారని అన్నారు. ఎప్పటికైనా ఆ భూములను సాగులోకి తేపోతే ఎర్రజెండాలు పాతి పేదలకు పంచుతామని హెచ్చరించారు. ఆనాడు మార్క్స్ పేదలందరికీ భూములు పంపిణీ జరగాలని చెప్పాడని వారి స్ఫూర్తితో జిల్లాలో కొనసాగుతున్న భూ పంపిణీషేధము ఎత్తివేసే విధంగా, ప్రభుత్వ భూములను సేద్యం చేసుకుంటున్నా పేదలకు నూతన పాస్ బుక్కులు వచ్చే విధంగా వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగించాలని జహంగీర్ పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ మాట్లాడుతూ కామ్రేడ్ రొడ్డ అంజన్న చిన్ననాటి నుండి ఎర్రజెండా రాజకీయాలకు ఆకర్షితులై కూలీ, భూమి, ఉపాధి కోసం అనేక ఉద్యమాలు చేపట్టారని అన్నారు. అనేక పోరాటాల ఫలితంగా వచ్చిన జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని ఎత్తివేయాలనె కుట్ర కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు

కొత్త కొత్త జీవోలు తెచ్చి 100 రోజుల పనిని 50 రోజులకు తగ్గించాలని చూస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా మోడీ ప్రభుత్వం సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి, రోజు కూలీ 600 ఇచ్చి, పని ప్రదేశాల్లో మౌలిక వసతులు కల్పించి, ప్రమాద బీమా సౌకర్యం కూడా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పట్టణ ప్రాంతాల్లో కూడా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను ప్రారంభించి పేదలను ఆదుకోవాలని కోరారు. దరఖాస్తు చేసుకుంటున్న ప్రతి వ్యక్తికి జాబ్ కార్డు ఇవ్వాలని నర్సింహ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బూరుగు కృష్ణారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. పాషా, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రాగీరి కిష్టయ్య, ప్రజానాట్యమండలి జిల్లా సహాయ కార్యదర్శి గోశిక కరుణాకర్ పాల్గొని మాట్లాడగా ఇంకా ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ, జిల్లా సహాయ కార్యదర్శి సిరిపంగి స్వామి, మండల ప్రధాన కార్యదర్శి బొజ్జ బాలయ్య, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వీర్లపల్లి ముత్యాలు, సంఘం జిల్లా ఆఫీస్ బేరర్స్ గుంటోజి శ్రీనివాస్ చారి, పల్లెర్ల అంజయ్య, కుకుట్ల చొక్కా కుమారి, రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, నాయకులు చీరిక సంజీవరెడ్డి, తడక మోహన్, చింతల సుదర్శన్, బోయ యాదయ్య, కొండే శ్రీశైలం, కందాల రవిందర్ రెడ్డి, అంతటి అశోక్, పొట్ట శ్రీను, జక్కిడి రమణారెడ్డి, తిగుల్ల శ్రీనివాస్, మీసాల శ్రీను, ఆదిముల నందీశ్వర్, మానే సాలయ్య, ఎర్ర శ్రీకాంత్, కాసం వెంకటేష్, రొడ్డ బగత్, రొడ్డ రాములమ్మ, కొంతం శ్రీనివాస్ రెడ్డి, యాట బాలరాజు, యాట ముత్యాలు, ఈ.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.





# మీసేవ కేంద్రాలలో ఆధార్ కార్డుల మార్పు కోసం నాలుగు నెలలుగా ఇబ్బంది పడుతున్న ప్రజలు




మిర్యాలగూడ , మే 12:-( వార్త మిర్రర్): గత 4 నెలలుగా మీ సేవా కేంద్రాల్లో నూతన ఆధార్ కార్డులు, కార్డుల్లో మార్పులు చేర్పులు చేసుకునే అవకాశం నోచుకోక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మిర్యాలగూడ పట్టణంలో ఎన్ఎస్పీ క్యాంపులో ఒక మీ సేవా కేంద్రం, బిఎస్ఎన్ఎల్ కార్యాలయంలో మీ సేవా, ప్రధాన తపాల కార్యాలయంలో మీ సేవా, రెడ్డి కాలనీలో ఒక మీ సేవా, మండలపరిషత్ కార్యాలయ ఆవరణలో మీ సేవా కేంద్రాలు పని చేస్తుండగా వాటిలో నూతన కార్డుల జారీ ప్రక్రియ జరగడం లేదు. ఇటీవల ప్రభుత్వ, ప్రైవేట్ పనులకు, పాఠశాలల్లో ప్రవేశాల కోసం విద్యార్థులకు ఆధార్ కార్డులు తప్పని సరి కాగా ఆధార్ పొందేందుకు మీ సేవా కేంద్రాల చుట్టూ చక్కర్లు కొట్టాల్సి వస్తుంది. ప్రస్తుతం విద్యా సంవత్సరం ప్రారంభం కానున్నందున ప్రతి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో యాజమాన్యాలు ఎల్కెజీలో ప్రవేశ సమయంలో ఆధార్ కార్డులు అడుగుతున్నారు. ఇప్పటి వరకు ఆధార్ పొందని చిన్నారులకు పాఠశాలల్లో ప్రవేశాలు ఇబ్బందికరంగా మారాయి. అదేవిధంగా రేషన్ కార్డుల కోసం దరఖాస్తుదారులకు ఆధార్ కార్డు తప్పనిసరి కాగా ఆధార్ కార్డు జారీ ప్రక్రియ జరగక పోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారని తెలిసింది. తాను 2019లో వివాహం చేసుకున్నానని వేరుగా కొత్త రేషన్ కార్డు కోసం గతంలో తల్లితండ్రుల కార్డు తాను తన ఇల్లాలు నుండి పేర్లు తొలగించుకుని దరఖాస్తు చేసుకోవాలని అనుకుని పట్టణంలోని మీ సేవా కేంద్రాలకు వెళితే ఆధార్ కార్డుల జారీ ప్రక్రియ జరగడం లేదంటున్నారని గాంధీ నగర్ వాసి రామకృష్ణటఆర్కే) పేర్కొన్నారు. అదేవిధంగా దామరచర్ల, వేములపల్లి, మాడ్గులపల్లి, అడివిదేవులపల్లీ మండల ప్రజలు కూడ ఆధార్ కార్డుల మిర్యాలగూడ మీ సేవా కేంద్రాలను ఆశ్రయిస్తున్నారు. కొత్త ఆధార్ కార్డుల జారీ ప్రక్రియ జరగక పోవడంతో వ్యయప్రయాసలకు గురవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు మీ సేవా కేంద్రాల్లో నూతన ఆధార్ కార్డులు జారీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# శ్రీ మార్కండేయ స్వామి ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలు నాయక్



దేవరకొండ మే 12 వార్త మిర్రర్: దేవరకొండ పట్టణ కేంద్రంలో శ్రీ మార్కండేయ స్వామి ఆలయంలో నిర్వహించిన స్వామి వారి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారిని దర్శించుకోని,వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ ప్రత్యేక పూజలు నిర్వహించిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్.అనంతరం ఎమ్మెల్యే ను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవరకొండ నియోజక వర్గ ప్రాంత ప్రజలంతా సుఖశాంతులతో పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని ప్రార్ధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, వడ్త్య దేవేందర్ నాయక్, సిపిఐ రాష్ట్ర నాయకులు పల్లా నర్సింహా రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శిరందాసు కృష్ణయ్య,పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు, ప్రజా ప్రతినిధులు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మే 20 జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపు




దేవరకొండ మే 12 వార్త మిర్రర్: దేవరకొండ పల్లా పర్వత్ రెడ్డి భవన్ లో సోమవారం నాడు ఈనెల 20వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె పోస్టర్ ఆవిష్కరణ ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో ఏఐటియు సి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పళ్ళ దేవేందర్ రెడ్డి నూనె రామస్వామి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి 44 ఉన్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకొచ్చి పెట్టుబడుదారులు పారిశ్రామికవేత్తలకు అనుకూలంగా కార్మిక చట్టాలను కోడు రూపంలో తీసుకువచ్చి కార్మికులకు ఎలాంటి హక్కులు లేకుండా కార్మిక సంఘాలు పెట్టుకునే హక్కు లేకుండా భారతదేశానికి స్వాతంత్రానికి పూర్వమే 1926 లో కార్మిక చట్టాలు పెట్టుకునే చట్టం పోరాడి సాధించుకోవడం జరిగిందని అటువంటి చట్టాలను కేంద్రంలో బిజెపి అధికారులకు వచ్చిన తర్వాత 2019లో కరోనాకాలంలో మెజార్టీ పార్లమెంటు సభ్యుల అభిప్రాయాలు తీసుకోకుండానే ఏకపక్షంగా కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా కుదించి తీసుకువచ్చిందని దీనికి యావత్తు కార్మిక వర్గం మే 20 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని వారు కార్మికులను కోరారు

ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు డివిజన్ కోశాధికారి జూలూరి వెంకట రాములు నీల వెంకటయ్య అలమురి మల్లయ్య గోదాసు కృష్ణయ్య దోమల వెంకటయ్య ధనయ్య పంగా సీనయ్య తదితరులు పాల్గొన్నారు.

# మిస్ వరల్డ్ అందాల పోటీలు విరమించుకోవాలి

**– సిపిఎం,ఎస్ఎఫ్ ఐ నాయకులు ముందస్తు అరెస్టు**




దేవరకొండ మే 12 వార్త మిర్రర్: నాగార్జునసాగర్ పర్యాటక ప్రాంతానికి సుందరించడానికి వస్తున్న ప్రపంచ సుందరి మనల్ని అడ్డుకుంటారని ముందస్తుగా అరెస్టు చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని సిపిఎం దేవరకొండ మండల కార్యదర్శి నల్ల వెంకటయ్య అన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిస్ వరల్డ్ అందాల పోటీలను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు అదేవిధంగా ఈ ప్రదర్శనకు రాష్ట్ర ప్రభుత్వం వేలాది రూపాయలు కేటాయిస్తూ ఇది రాష్ట్రానికి లాభదాయకమని రెవిన్యూ జనరేటింగ్ ప్రాజెక్టు అని దండోరా వేస్తున్నారని పెట్టుబడులు వంటి రంగాలలో అభివృద్ధికి ఇది అవకాశమని ఊదరగొడుతున్నారని ఎద్దేవ చేశారు మిస్ వరల్డ్ పోటీలు ఎవరికి ఎవరు కొరకు జరుగుతున్నాయని ప్రశ్నించారు. ప్రపంచి కరణ తర్వాత కార్పొరేట్ కంపెనీలు తమ ఉత్పత్తులు లాభసాటిగా అమ్ముకోవడం కోసం అతిపెద్ద మార్కెట్ అయినా భారతదేశ వైపు దృష్టి సాధించాయని అన్నారు శ్రమకై జీవన సౌందర్యానికి ప్రాధాన్యత ఇచ్చే మహిళలను తల్లిగా చెల్లిగా గౌరవించే ఈ దేశంలో అద్దం నగ్నంగా అందం కొలిచి, సౌందర్య వతులుగా ప్రకటించే మిస్ వరల్డ్ పోటీలను ఈ దేశపు మహిళలు ఎంత సహించరని అన్నారు. స్వతంత్రం వచ్చి%శ్రీ% 77ఏళ్ళు అయితున్నప్పుడు కూడా ఇంకా 26% అక్షర జ్ఞానానికి దూరంగా,పేదరికంలో 143 దేశాలలో 136 వ దేశంగా, ఆకలి సూచిలో 166 దేశాల్లో 101 గా ఉన్న ఈ దేశంలో 80 కోట్ల మంది ప్రజ లు ఆహార భద్రత పథకం కోసం ఎదురుచూస్తున్నా ఈ దేశంలో ఈ అందాల పోటీలు ఎవరు కోసమని ఆవేదన వ్యక్తం చేశారు

ఈ పోటీల మీద పెట్టె ఖర్చు గ్రామీణ పాఠశాలల్లో, బాలికల హాస్టల్ లో కనీస మౌలిక వసతులు లేక ఇబ్బందులకు గురవుతున్నారని వాటిని వైద్య సౌకర్యాలకు మహిళా భద్రతకు కేటాయించొచ్చని అన్నారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్,వడ్డేపల్లి యాదగిరి బిజిలి లింగయ్య, బుడిగ పాక వెంకటరమణ, ఇసం మల్లేష్, కుందూరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మిస్ వరల్డ్ అందాల పోటీని వెతికిస్తూ సాగర్ పయనం ఏమైనా ఐద్వా, డివైఎఫ్ఐ కార్యకర్తల అరెస్టు

మిర్యాలగూడ మే 12:- (వార్త మిర్రర్): నాగార్జునసాగర్ బుద్ధ వనం సందర్శనకు మిస్ వరల్డ్ అందాల పోటీ దారులను వ్యతిరేకిస్తూ నిరసనకు వెళ్తున్న మిర్యాలగూడ ఐద్వా టూ టౌన్ అధ్యక్షురాలు, జిల్లా కమిటీ సభ్యురాలు కంచర్ల ఉర్మిళను ముందస్తుగా రవీంద్ర నగర్ ఆమె ఇంటి వద్ద సోమవారం అరెస్టు చేసి రూరల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. అదేవిధంగా మిర్యాలగూడ ఐద్వా టూ టౌన్ కార్యదర్శి ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాదూరు గోవర్ధన ముందస్తుగా పోలీసులు ఆమె ఇంటి వద్ద నుండి అరెస్టు చేసి మిర్యాలగూడ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తీసుకువెళ్ళారు. అదేవిధంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఎం.రవినాయక్, నాయకులు పతాని శ్రీనివాస్ లను అరెస్టు చేసి రూరల్ పోలీసు స్టేషన్ లో ఉంచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అరెస్టులతో ప్రజా ఉద్యమాలను ఆపలేరన్నారు.



వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి

## వికలాంగుల హక్కుల సమస్యలు పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడి జయప్రదం చేయండి



సంస్థాన్ నారాయణపూర్ ఏప్రిల్ 12 :( వార్త మిర్రర్ ) నారాయణపురం మండల కేంద్రంలోని చౌరస్తాలో దగ్గర వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ పి ఆర్ డి నారాయణపురం. మండల కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 16 17 తేదీల్లో జరగబోయే జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ముట్టడి విజయవంతం చేయాలని కరపత్రాలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్.పి.ఆర్.డి. జిల్లా కార్యదర్శి వనం ఉపేందర్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఉన్న వికలాంగులందరికీ అంథోదయ్యా రేషన్ కార్డ్స్ ఇచ్చి అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి దాంట్లో కూడా వికలాంగులకు స్పెషల్ కోట లో వికలాంగులకు ఇండ్లు కూడా మంజూరు చేయాలని కోరడం జరిగింది అదేవిధంగా 2010 నుండి పెన్షన్ పొందుతున్న ప్రతి వికలాంగులకి యూ డి ఐ డి కార్డు పంపిణీ చేయాలని స్వయం ఉపాధి కోసం దరఖాస్తు చేసిన వారికి వెంటనే ఎలాంటి షరతులు లేకుండా రుణాలు ఇవ్వాలని అదేవిధంగా యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో వికలాంగులకు వినియోగించుకున్నంటదుకు ఆటోలు మరియు మూడు చక్రాల స్కూటీ లను అనుమతించి అదేవిధంగా తిరుపతి మాదిగ వికలాంగులకు ప్రత్యేక దర్శనం సౌకర్యం కల్పించాలి వికలాంగులకు జిల్లా మండల కేంద్రాల్లో ఉన్న ఆర్టీసీ షాపింగ్ కాంప్లెక్స్ లో ఐదు శాతం వికలాంగులకు కేటాయించాలి అదేవిధంగా జిల్లా కేంద్రంలో వికలాంగుల కోసం ప్రత్యేకంగా వేగజాల స్థలం కేటాయించి కమ్యూనిటీ హాల్ నిర్మించాలి అదేవిధంగా ఉపాధి హామీ పథకంలో వికలాంగులతో ప్రత్యేకంగా శ్రమ శక్తి సంఘాలను ఏర్పాటు చేసే ప్రతి ఒక్కరికి జాబ్ కార్డు జారీ చేసి 150 రోజులు పని కల్పించాలి రోజుకు 600 ఇవ్వాలని కూడా డిమాండ్ చేయడం జరిగింది ఇలా చెప్పుకుంటూ పోతే అనేక సమస్యలతో సతమతమవుతున్న వికలాంగులకు చేయూతనిచ్చి రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఎన్ పి ఆర్ డి డిమాండ్ చేస్తున్నాము అదేవిధంగా ఈనెల 16 17 తేదీల్లో జరగబోయే ధర్నాకు అనేకమంది వికలాంగులు వచ్చి తమ ఆవేదనని చెప్పుకోవాలను కూడా మండల వికలాంగులకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ పి ఆర్ డి జిల్లా ఉపాధ్యక్షులు పిట్ట శ్యామసుందర్ ఎన్ పి ఆర్ డి మండల కార్యదర్శి దుర్గం గోపాల్ మండల నాయకులు బాకారం కృష్ణ సికలమెట్ల మధు తిరుమల సాయినాథ్ చిలివేరి కృష్ణ తదితరు పాల్గొన్నారు

# ఘనంగా బీరప్ప స్వామి కామరాతి కళ్యాణ మహోత్సవం -వెల్లివిరిసిన ఆధ్యాత్మిక శోభ

**– హాజరైన ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య–చిందం మల్లికార్జున్–డాక్టర్ ర్యాకల శ్రీనివాస్**



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి: యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటలో శ్రీశ్రీశ్రీ బీరప్ప స్వామి, కామరాతి దేవి కళ్యాణ మహోత్సవాల సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున బోనాల ఊరేగింపులతో స్వామివారికి సమర్పించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, చిందం మల్లికార్జున్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు వివిధ పార్టీల నాయకులు భక్తులు స్వామివారిని దర్శించుకుని తమ ముక్కులను తీర్చుకున్నారు

# వీరమరణం పొందిన అగ్నివీర్ మురళి నాయక్ కు జోహార్లు అర్పించిన జర్నలిస్టు



మిర్యాలగూడ మే 12:-( వార్త మిర్రర్ ): భారత్ , పాక్ యుద్ధంలో వీరమరణం పొందిన అమర సైనికులు, ఎపికి చెందిన అమరుడైన వీర జవాన్ మురళినాయక్ కు సోమవారం రాత్రి మిర్యాలగూడ జర్నలిస్టులు స్థానిక తెలంగాణ అమరావీరుల స్థూపం వద్ద కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు ఖాజా హమీదొద్దీన్ మాట్లాడుతూ భారత్–పాక్ యుద్ధంలో శత్రువు సైన్యంపై సైనికులు తమ ప్రాణాలను లెక్కచేయకుండా పోరాడారని కొనియాడారు. అమర జవాన్ మురళి నాయక్ దేశానికి చేసిన సేవలు, వీరోచిత పోరాటం మరువలేనిది అన్నారు. మురళి నాయక్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన పోరాటం వృథాపోదన్నారు. ఆయన కుటుంబానికి జర్నలిస్టులు అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు మహమ్మద్ అస్లాం, అయుబ్, వాడపల్లి రమేష్, నాజిమ్, గుండా మహేష్, నరేందర్ రెడ్డి, మంద సైదులు, బొంగరాల మట్టయ్య, గద్దల జయరాజు, శ్రీను, లక్ష్మణ్, జంగా లక్ష్మణ్ యాదవ్, పి.బాలాజీరావు, కట్టా బాబు, హరీష్, భాస్కర్, కాతోజు నాగచారి, రాచకొండ రమేష్, మందా లక్ష్మణ్, వెంకట్, ఎస్.శివయాదవ్, నల్లగంతుల నాగభూషణం, కందుకూరి సుదర్శన్, అలుగుబల్లి వెంకట్, నాగేందర్, కె.నరసింహ, రాయించి నాగేష్, ఇటికాల శివ, మాణిక్యం, ఉమర్ అఖిల్, హాఫిజ్ రఫీ పాల్గొన్నారు.

# తుర్క కాశ కార్మికుల సమస్యల్ని కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని

**– ఈటెల రాజేందర్ కి వినతి పత్రం అందజేసిన బడేసాబ్**



సంస్థాన్ నారాయణపూర్ ఏప్రిల్ 12 :( వార్త మిర్రర్ ): మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు మాజీ మంత్రి వర్యులు ఈటెల రాజేందర్ నీ తెలంగాణ తుర్క కాశ కార్మికుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే బడేసాబ్ శామీర్ పేట లోనీ నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి మా కార్మికులు ఎదుర్కుంటున్న సమస్యలపై ఎన్టీవీ డిబెట్ లో మాట్లాడినందుకు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సత్కరించడం జరిగింది.అనంతరం తెలంగాణ తుర్క కాశ సమస్యలు కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లాలని అలాగే పార్లమెంట్లో మా కార్మికుల సమస్యల పై తమ గొంతు గట్టిగా వినిపించి మా కార్మికులకు అండగా నిలబడాలని వినతి పత్రం అందజేశారు.అనంతరం ఎంపీ ఈటెల రాజేందర్ స్పందిస్తూ తుర్క కాశ కార్మికులు బండలు కొట్టుకుంటూ జీవనం కొనసాగిస్తు కాలం ఎల్లదీస్తున్నారు అని అన్నారు.వారికి కేంద్ర ప్రభుత్వ అండగా నిలబాడుతుంది అని భరోసా కల్పిస్తూ రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో కార్మికుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళుతానని అన్నారు. కార్యక్రమంలో సంస్థాన్ నారాయణపురం మండలం రిపోర్టర్ షేక్ కైసర్, పుర్లకుంట జానీ పాల్గొన్నారు..

## సుందరీకరణ పనుల పేరుతో నిధుల దుర్వినియోగం...

# నేటికీ పూర్తికాని అభివృద్ధి పనులు





**– బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత నవారు మల్లారెడ్డి**

బాలాపూర్, వార్త మిర్రర్: అల్మాస్ గూడ గ్రామ పరిధి పోచమ్మకుంట ,కోమటికుంట లకి సంబందించిన అసంపూర్తిగా. నిలిపేసిన సుందరీకరణ పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలతో కలసి బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవారు మల్లారెడ్డి పరిశీలించారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి అల్మాస్ గూడ గ్రామంలో కోమటికుంట ,పోచమ్మకుంట లకి సంబంధించి సుందరీకరణ చేస్తాం ,వాకింగ్ ట్రాక్ నిర్మిస్తామనే పేరుతో ఒక్కో చెరువుకి ఒక్కో కోటి రూపాయల నిధులు కేటాయిస్తున్నట్లు మహేశ్వరం ఎం ఎల్ ఏ, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ప్రకటించి 2021 వ సంవత్సరంలో , మరోసారి 2023 వ సంవత్సరంలో కోమటికుంట చెరువుకి హెచ్ఎండిఏ నిధులు 2కోట్ల యాభై లక్షల రూపాయలు కేటాయిస్తున్నట్లు గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో ఫౌండేషన్ స్టోన్స్ వేసి రెండు చెరువులకు చుట్టూ నామ మాత్రంగా భవన నిర్మాణ వ్యర్థాలతో ,చెత్తా చెదారాల తో బండ్ (కట్ట )వేశారని నవారు మల్లారెడ్డి తెలిపారు. వాకింగ్ ట్రాక్ పూర్తి కాలేదు సుందరీకరణ పేరుతో అవినీతి జరిగిందన్నారు అసంపూర్తిగా ఉన్న సుందరీకరణ పనుల ను స్థానిక ఎం ఎల్ ఏ పట్టించుకోకపోవటంతో ఈ చెరువుల పక్కన ఉన్న వివిధ కాలనీల ప్రజలు మురుగు నీరు వాసన భరించలేక మరోవైపు దోమల బెడదతో స్థానికులు తీవ్ర ఇక్కట్ల పాలవుతున్నారన్నారు. దాదాపు నాలుగు సంవత్సరాల క్రితం మొదలు పెట్టిన సుందరీకరణ పనులు ఇప్పటికి పూర్తి చేయకపోవటం దారుణమని వండిపడ్డారు. స్థానిక ఎం ఎల్ ఏ, స్థానిక బి ఆర్ ఎస్ నేతల నిర్లక్ష వైఖరి వల్లే ఈ సుందరీకరణ ,వాకింగ్ ట్రాక్ పనులు ఆగిపోయాయి అనే విషయం ప్రజలందరికి అర్ధమవుతోందన్నారు . ఈ బండ్ వేయటంలో ఏ మాత్రం నాణ్యతా ప్రమాణాలు పాటించలేదని, సరైన మట్టి అంటే మొరం వేసి చుట్టూ బండ్ వేస్తే చాలా బాగుంటుందని, కానీ సంబంధిత కాంట్రాక్టర్ కట్ట వేయటానికి పనికి రాని మట్టి అంటే భవన నిర్మాణ వ్యర్థాలు ,చెత్త చెదారం వాడటం జరిగిందని తెలిపారు. అట్లాగే చెరువుల చుట్టూ బండ్ (కట్ట ) వేయటం వల్ల పైన నుండి వచ్చే వరద నీరు చెరువులోకి సాఫీగా రాకుండా బండ్ వేశారన్నారు. సంబంధిత కాంట్రాక్టర్ ఇప్పటికి దాదాపు నాలుగు సంవత్సరాలు దాటినా ఇంతవరకు చెరువుల సుందరీకరణ పనులు పూర్తి చేయకపోవటం లో ఆంతర్యం ఏమిటో అర్ధం కావటం లేదన్నారు. గత రెండు సంవత్సరాల క్రితం కాంగ్రెస్ పార్టీ తరపున కోమటి కుంట ,పోచమ్మకుంట లకి సంబంధించి సుందరీకరణ పనులు సక్రమంగా జరగటం లేదని నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా స్థానిక టీ ఆర్ ఎస్ కార్పొరేటర్లతో కుమ్మక్కై అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఒక వినతి పత్రం అందజేసినట్లుగా తెలిపారు రెండు చెరువుల సుందరీకరణకు %వఅఅఱ% నిధులు కేటాయించారో, కాంట్రాక్టర్ కి ఇప్పటికి ఎంత డబ్బులు( బిల్స్ )విడుదల చేశారనే విషయం మాకు స్థానిక అధికారులు తెలపటం లేదని స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ ఎం ఎల్ ఏ, బి ఆర్ ఎస్ పార్టీ నేతల వల్ల ఈ సుందరీకరణ పనులు అయ్యే పని కాదని తేలిపోయిందన్నారు. కాబట్టి మేము కాంగ్రెస్ పార్టీ తరపున బాధ్యత తీసుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వలో కాంగ్రెస్ ప్రభుత్వం హైద్రాబాద్ చుట్టుపక్కల శివారు ప్రాంతాల్లో ఉన్న చెరువులను ,కుంటలను కాపాడాలని ప్రత్యేక శద్ధతో ఉన్నారు కాబట్టి తప్పకుండా స్పెషల్ ఫండ్ తీసుకువస్తామని తెలిపారు. అల్మాస్ గూడ గ్రామ పరిధిలోని పోచమ్మకుంట ,కోమటికుంటలకి సంబంధించి అసంపూర్తిగా ఉన్నటువంటి సుందరీకరణ ,వాకింగ్ ట్రాక్ నిర్మాణాలు త్వరలో ఎలాంటి అవినీతి అక్రమాలకు తావులేకుండా వెంటనే పూర్తి చేసేలా మహేశ్వరం నియోజక వర్గ ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లి రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు తో ఈ పనులు అయ్యేలా మేము కాంగ్రెస్ పార్టీ తరపున ఒత్తిడి తెస్తామని నవారు మల్లారెడ్డి తెలిపారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రామిడి శ్రీనివాసరెడ్డి ,దిండు శ్రీనివాస్ గౌడ్ ,మల్గారి శ్రీధర్ రెడ్డి ,కే వంశీ ,చంద్రం ,లక్ష్మయ్య గౌడ్ ,సత్తిరెడ్డి ,కొండయ్య , విద్యాసాగర్ ,సుదీర్ తదితరులు పాల్గొన్నారు .


## పల్లె దవాఖానా తో ప్రజల చెంతకు మెరుగైన వైద్యం

**– ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్**



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 12: కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేస్తున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కార్యక్రమంలో భాగంగా రాయికల్ మండలం అయోధ్య, అల్లీపూర్ గ్రామాలలో ఒక్కో గ్రామం లో 20 లక్షలతో నిర్మించిన పల్లె దవాఖానలను ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. అయోధ్య పల్లె దవాఖాన కు స్థలం ఇచ్చిన భూదాతలు ప్రభాకర్ రెడ్డి ,శ్రీరంగ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, వినోద్ రెడ్డి లను సత్కరించిన ఎమ్మెల్యే. అయోధ్య లో ఎస్సీ సబ్ ప్లాన్ లో భాగంగా మంజూరైన 10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. అయోధ్య గ్రామానికి చెందిన ఎడమల పురుషోత్తం రెడ్డి కి గుండె శస్త్ర చికిత్స కాగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్. అల్లీపూర్ గ్రామంలో ఈ జి ఎస్ నిదులతో సీసీ రోడ్డు నిర్మాణానికి కృషి చేసిన ఎమ్మెల్యే కి వార్డు మహిళలు, ప్రజలు శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ ప్రమోద్, డిప్యూటీ డి ఎం హెచ్ఓ శ్రీనివాస్, ఎంపీడీవో చిరంజీవి, డి ఈ మిలింద్, ఎంపీవో సుష్మా,పాక్స్ చైర్మన్ లు రాజిరెడ్డి, ఏనుగు మల్లారెడ్డి, రాజలింగం, మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు నాయకులు గన్నె రాజిరెడ్డి, కోల శ్రీనివాస్,రవీందర్ రావు, గంద్ర రమాదేవి అచ్యుత రావు, మాజీ సర్పంచ్ లు జీవన్ రెడ్డి, కొండల్ రెడ్డి, శారద, మాజీ ఎంపీటీసీ రవీందర్, యం.రవీందర్, సురేష్ గౌడ్, తిరుపతి, రాజ శ్రీనివాస్, అత్తినేని రాజన్న, ముకీద్, వెంకటేష్, రత్నాకర్ రావు, ఎలుముల భూమయ్య, జగన్, ప్రశాంత్, వేణు, జగదీష్, రాజలింగం, సంజీవరావు, సతీష్, సురేష్, నరేష్,అజాజ్, కోరేపు మధు, ధావన్ పల్లి నర్సయ్య, గ్రామ,మండల నాయకులు,మాజీ సర్పంచులు, మహిళలు,వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..

# ఇస్మాయిల్ ఫ్రూఫ్‌లు దిద్దారు




నా తొలి కవితా సంపుటి 'మువ్వల చేతికర్ర'. ఎం.ఎ. రెండో సంవత్సరంలో ఉండగానే మాస్టారు అత్తలూరి నరసింహా రావుతో పుస్తకం వేద్దాం అంటే ఒక సంవత్సరం ఆగండి మరిన్ని మంచి కవితలతో వేద్దురు గాని అన్నారు. అలా 1987కి గాని నా కవితా సంపుటి గ్రంథ రూపంలో రాలేదు. ముందుమాటలు ఎవరితో రాయించాలనుకుంటున్నారు అని అడిగారు. అజంతా, మో, ఇస్మాయిల్, సంజీవ్ దేవ్... ఇలా పేర్లు చెప్పాను. ఆయన వేల్చేరు నారాయణరావుతో ముందుమాట, చంద్రగారితో ముఖచిత్రం వేయిద్దాం అని ప్రయత్నించారు. కానీ ఇద్దరూ దొరకలేదు. చివరికి ఇస్మాయిల్ గారు ఉత్తరం రాస్తే శీలా వీర్రాజు గారు రెండు బొమ్మలు వేసి పంపి నచ్చింది వాడుకోమన్నారు. మో ముందుమాట రాసి రెండు శీర్షికలు పెట్టి పంపారు నచ్చింది తీసుకోమని. 'ఏదారీలేదాయె నాకీ జగాన' శీర్షిక తీసుకున్నాం. ఆంధ్రా యూనివర్సిటీ స్కాలర్స్ హాస్టల్ రూంలో అది అందుకున్న రోజున ఎన్నిసార్లు చదువుకున్నానో! ఇక ఇస్మాయిల్ ఎంతకీ ముందుమాట రాయడం లేదు. ఒకసారి విశాఖపట్నం నుండి యానాం వెళ్తూ కాకినాడలో దిగి లచ్చిరాజువారి వీధి లోని వారి ఇంటికి వెళ్లి, 'మీ పీకల మీద కూర్చోడానికి వచ్చాను' అన్నాను. ఆయన చిరునవ్వు నవ్వి 'మీకా శ్రమ అక్కర్లేదు, నా పీకల మీద నేనే కూర్చున్నాను, అయినా పలకడంలేదు' అన్నారు. ఆ తర్వాతెప్పుడో ఇస్మాయిల్ శ్రీమతి నా కవితలు అటూ ఇటూ తిరగేసి, 'ఆ అబ్బాయి బాధపడుతున్నాడు. నాలుగు మాటలు రాసి ఇచ్చేయం'డంటే ఎట్టకేలకు ఇచ్చారు. అత్తలూరి నరసింహారావు 'సంజీవరావు– శిఖామణి' అని నా పరిచయ వ్యాసం రాసారు.నేను నా కవిత్వమూ చేసుకున్న అదృష్టం ఏమిటంటే 'మువ్వల చేతికర్ర' కవితా సంపుటికి ఇస్మాయిల్ ప్రూఫ్‌లు దిద్దడం. కాకినాడ మసీదు సెంటర్లో జిలానీ పాన్ షాప్ ఎదురు వీధిలో వరలక్ష్మి ప్రెస్‌లో పుస్తకం కంపోజ్ అవుతోంది. ప్రూఫ్ ఫారాలను మడత పెట్టి సైకిల్ క్యారేజీకి పెట్టి ఇంటికి తీసుకువచ్చి చిలకలు వాలిన చెట్టు లాంటి పచ్చని సిరాతో జాగ్రత్తగా ప్రూఫ్‌లు దిద్ది, మళ్ళీ సైకిల్ మీద తీసుకెళ్లి ప్రెస్‌లో ఇచ్చేవారాయన. ఇది నా కవిత్వం చేసుకున్న అదృష్టంగా ఇప్పటికీ భావిస్తాను. ఇక అట్టవెనక మంచి ఫోటో కావాలన్నారు. యానాం పిల్లరాయ వీధిలో పట్నాల రమణప్రసాద్ రెయిన్బో స్టూడియో ఉంది. ఆయన కాలేజీలో మాకు సూపర్ సీనియర్. స్టూడియోకి వెళ్తే రెండు మూడు ఏంగిల్స్‌లో ఫోటోలు తీసాడు. అందులో ఒకటి 'మువ్వల చేతికర్ర' వెనక అట్ట మీద వేసాం. పుస్తకం దుబాయ్‌లో ఉన్న మా పెద్దన్నయ్య కర్రి శివాజీ రావు ఆర్థిక సౌజన్యంతో అచ్చయింది. అందుకు అమ్మ లాంటి వదిన ధనలక్ష్మి అభిమానం మర్చిపోలేనిది. 'మువ్వల చేతికర్ర' జూలై 1987లో కాకినాడ శ్రీ వెంకటలక్ష్మి ప్రింటింగ్ ప్రెస్ లోనూ, మల్టీకలర్ కవర్ పేజీ రాంషా గారి ధర్మచక్ర ప్రెస్, సామర్లకోట లోనూ అచ్చయ్యాయి.ఇక ఆవిష్కరణ సభ 18 అక్టోబర్ 1987న ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు శాఖ తరపున యూనివర్సిటీ అసెంబ్లీ హాలులో జరిగింది. తెలుగు శాఖ అధ్యక్షులు డా. లకంసాని చక్రధరరావు అధ్యక్షత వహించగా, స్మైల్ ఆవిష్కరించారు. అంకితం గురువుగారు కందర్ప వెంకట నరసమ్మ, తొలి ప్రతి త్రిపుర స్వీకరించారు. కవిత్వం గురించి చందు సుబ్బారావు, భైరవయ్య, వాడ్రేవు చినవీరభద్రుడు, అత్తలూరి మాట్లాడారు. పల్లికొండ ఆపదరావు ఆహ్వానం పలకగా కోలవెన్ను మలయవాసిని ముగింపు వాక్యాలు పలికారు. మాట్లాడని అతిథులు ఇస్మాయిల్, మో లు సభకు రాలేదు. సభ రోజు ఉదయం ఒక ప్రమాదం, సాయంత్రం ఒక ప్రమాదం జరిగాయి. ఉదయం ప్రమాదం ఏమిటంటే కాకినాడ నుండి వస్తున్న మిత్రుడు పొట్నూరి ప్రభునాథ్ అనకాపల్లి వద్ద రైలు నుండి జారిపడిపోవడం. ప్రాణాపాయం తప్పింది. ఇక సాయంత్రం ప్రమాదం: స్మైల్ మంచి ఫోటోగ్రాఫర్ కదా! తన కెమెరా ఎవరికో ఇచ్చి ఆవిష్కరించి, ప్రసంగించి, ఫోటోలు తీయడానికి కిందకు వెళ్లిపోయారు. ఓ ఎన్ని క్లిక్‌లో, ఎన్ని ఫ్లాష్‌లో! సభ అయ్యాక కెమెరాలో రీల్ లోడ్ చెయ్యడం మర్చి పోయిన సంగతి తెలిసింది! 'మువ్వల చేతికర్ర' అమలాపురం సరసం అవార్డు, తెలుగు విశ్వవిద్యాలయం పురస్కారం, ఫ్రీవర్స్ ఫ్రంట్ పురస్కారం, ఉమ్మడిశెట్టి పురస్కారం వంటివి అందుకుంది. అప్పట్లో సాహిత్య వ్యాసాలు, ఇంటర్వ్యూలలో 'మువ్వల చేతికర్ర' ప్రస్తావన లేనివి అరుదు. చేరాతల్లో మువ్వల చేతికర్ర వ్యాసానికి మంచి స్పందన వచ్చింది. ఆ రెండేళ్లు గొప్ప కవిత్వ జ్వరంతో నన్ను భుజాలు పట్టుకుని ఊపేసింది, అప్పటికీ ఇప్పటికీ నన్ను కవిత్వంలో ఐడెంటిఫై చేసి చూపుతోంది నా 'మువ్వల చేతికర్ర'.

## జగిత్యాలలో ఘోర రోడ్డు ప్రమాదం

**– బైక్ ను ఢీకొట్టిన కారు..వ్యక్తితో పాటు చిన్నారి మృతి.**





వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి మే 12: జగిత్యాల జిల్లా కేంద్రంలోని హనుమాన్ వాడలో సోమవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. పట్టణంలోని హనుమాన్ వాడ కు చెందిన పాదం మల్లేశం అతని సోదరుడు శేఖర్ కూతురు వితన్వికి(18 నెలలు) చాకెట్లు కొనివ్వడానికి తమ ఇంటి నుండి దుకాణానికి పల్సర్ బైక్ పై బయలుదేరగా అతివేగంగా వచ్చిన కారు బైక్ ను ఢీకొట్టడంతో వారిద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న జగిత్యాల డిఎస్పీ రఘుచందర్, పట్టణ ఇన్స్పెక్టర్ వేణుగోపాల్ లు సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రికి తరలించారు. మల్లేశం, వితన్వి మృతితో కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి.

## మహనీయుల జీవిత స్ఫూర్తితో సేవలందిస్తా



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 12: మహనీయుల జీవిత చరిత్ర స్ఫూర్తితో సామాజిక సేవా కార్యక్రమాలను అందిస్తానని దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత, జిల్లా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చిరందాసు ధనుంజయ తెలిపారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణలను త్వరలోనే ప్రకటిస్తామన్నారు. స్వాతంత్ర సమరయోధులు మాజీ మంత్రివర్యులు తెలంగాణ సాధన కోసం జీవితాన్ని త్యాగం చేసిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్ర ఆధారంగా యూనిటీ ద మ్యాన్ ఆఫ్ సోషల్ జస్టిస్ పేరిట రూపొందించిన డాక్యుమెంటరీ చిత్రానికి ప్రతిష్టాత్మకమైన దాదాసాహెబ్ ఫాల్కే అవార్డును సాధించడంతోపాటు కెమిస్ట్ స్టాండర్డ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్కు జిల్లా అధ్యక్షుడిగా మూడవ పర్యాయం ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకొని చౌటుప్పల్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ఎన్ హెచ్ 9 హోటల్లో సోమవారం రోజున సన్మానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. పూలమాలలు, సార్వలతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుక్కడపు భాస్కర్ కోశాధికారి కొండూరు భాస్కర్లను సైతం ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత చిరందాసు ధనుంజయ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంతో పాటు తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని త్యాగం చేసినటువంటి మహనీయుడైన కొండా లక్ష్మణ్ బాపూజీ పేరిట చిత్రాన్ని నిర్మించడం తన పూర్వజన్మ సుకృతం అని తెలిపారు. ఎలాంటి లాబాపేక్షను ఆశించకుండా కొండా లక్ష్మణ్ బాపూజీ గారు ప్రజానీకం కోసం చనిపోయేవరకు పని చేశారని తెలిపారు. నేటి తరం యువత బాపూజీని ఆదర్శంగా తీసుకొని జీవనం సాగించాలని కోరారు. రానున్న రోజుల్లో మరింత మంది మహనీయుల ఆశయ సాధన కోసం పనిచేయడంతో పాటు వారి జీవితాలను ఆధారంగా బయోపిక్ చిత్రాలను నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. అదేవిధంగా కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంఘం సంక్షేమానికి కూడా పాటుపడతామన్నారు. సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రంలోనే ముందు వరుసలో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ జిల్లా మాజీ ఆర్గనైజింగ్ సెక్రటరీ గుండు శంకరయ్య, చౌటుప్పల్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు అయ్యాడపు ప్రతాపరెడ్డి, ప్రధాన కార్యదర్శి తిరందాసు వెంకటేశం, ఉపాధ్యక్షులు గార్దాసు నరసింహ, తొర్పునూరి వెంకటేశం గౌడ్, దూడల రమేష్ గౌడ్, కోశాధికారి తిరందాసు వేణు, ప్రతినిధులు కటకం ప్రశాంత్, గర్దాసు భాస్కర్, జల్ల వినోద్, మెగావత్ పరమేష్ నాయక్, రచ్చ వెంకటరమణ, వేముల భాగ్యలక్ష్మి, తీరందాసు నరహరి, చిట్టిప్రోలు శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు..

## అందాల పోటీల కు అడ్డుపడతారని. ఐద్వా నాయకుల అరెస్టు...



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి మే 12: దేశం ఒక ప్రక్క ఉగ్రవాద దాడులతో. రాష్ట్రం అప్పుల ఊబిలో ఉంటే. తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాదులో అందాల పోటీలతో మహిళల విలువలను దిగజార్చే పోటీలు అవసరమా అని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం.(ఐద్వా) అందాలకు పోటీలకు వ్యతిరేకంగా కార్యక్రమాలు నిర్వహిస్తారని అన్నారు. ముందస్తు చర్యగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని మహిళా సంఘం నాయకురాలను ముందస్తు గ అరెస్టు చేయడం.ప్రభుత్వ చేతకానితనమని మహిళా సంఘం నాయకురాలు బత్తుల జయమ్మ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అనేక హామీలు ఇచ్చి అధికారం రాగానే హామీలను మరిచినారని అన్నారు. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## కుల అహంకారంతోనే ఈటల రాజేందర్ పై జగ్గారెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారు....



నల్లగొండ జిల్లా వార్త మిర్రర్ ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో గాడితప్పిన కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు, బిజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు ఈటల రాజేందర్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ప్రశ్నిస్తే ,కాంగ్రెస్ పార్టీ నాయకులు జగ్గారెడ్డి కుల అహంకారంతో రాజకీయ విలువలను మరచిపోయి ,ఈటెల రాజేందర్ పట్ల తీవ్రమైన అనుచిత వ్యాఖ్యలు చేయడం సమంజసం కాదని ,ఈటెల రాజేందర్ కు బహిరంగ క్షమాపణలు చెప్పకపోతే బీజేపీ పార్టీ కార్యకర్తలు,బీసీ సంఘాలు నిన్ను బట్టలుడదీసి ఉరికించి కొడతారని పాలకూరి రవిగౌడ్ హెచ్చరించారు.. ఈ సందర్భంగా రవిగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మలిదశ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి తెలంగాణ ఉద్యమ సమయంలో తన పదవులకు త్యాగం చేసిన ఘనత ఈటెల రాజేందర్ ది అని రవిగౌడ్ గుర్తుచేశారు.. నైతిక విలువలతో కూడిన రాజకీయాలకు నిదర్శనం ఈటెల రాజేందర్ అని కొనియాడుతూ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి అండగా పేదల హృదయాలను గెలుచుకున్న ప్రజల నాయకుడు ఈటెల రాజేందర్ అని రవిగౌడ్ అన్నారు . మాఫియాను పెంచి పోషిస్తున్న నువ్వు సమాజంలో చీడ పురుగులా ఉండి నీ కుల అహంకారంతో ఈటల పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూన్నవని మండిపడ్డారు..

# ప్రతిరోజు మీరు టీ ఎన్ని సార్లు తాగుతున్నారు?



ఒత్తిడిగా అనిపించినప్పుడు ఓ కప్పు టీ తాగితే ఉపశమనం పొందుతారు. అలాగే తలనొప్పిగా ఉన్న సమయంలో కూడా టీ చక్కగా పనిచేస్తుంది. క్యాన్సర్ కారకాలను నిర్వీర్యం చేయడంతోపాటు రక్తం గడ్డ కట్టకుండా కాపాడుతుంది. టీలో యాంటీ ఆక్సిడెంట్లు, విటమిన్స్, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. రోగనిరోధక శక్తిని పటిష్టం చేసి బ్యాక్టీరియా, వైరస్‌ల నుంచి కాపాడటంతోపాటు, జీర్ణాశయ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. గుండె వ్యాధులు, క్యాన్సర్ వంటి వ్యాధులను నిరోధించడంతోపాటు పాడైన జీవకణాలను ఉత్తేజపరుస్తుంది. చాలా మంది టీ తాగడం వల్ల రిఫ్రెష్‌మెంట్‌గా ఉంటుందని, అందుకే తాగుతామని చెబుతుంటారు. కానీ టీ మంచి రెఫ్రెష్‌మెంట్ మాత్రమే కాదు ప్రతిరోజు టీ తీసుకోవడం వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుందని ఎన్నో పరిశోధనలు కూడా నిరూపించాయి. క్రమం తప్పకుండా తాగితే అనారోగ్యాలు రావు. క్రమం తప్పకుండా టీ తాగేవారు గుండె సంబంధ వ్యాధుల బారిన పడటం, ఏదైనా కారణం వల్ల అకస్మాత్తుగా మరణించే అవకాశం తక్కువని శాస్త్రవేత్తలు కనుగొన్నారు. ముఖ్యంగా స్ట్రోక్ వచ్చే ప్రమాదం తక్కువని చెబుతున్నారు. ముఖ్యంగా టీ క్రమంగా తాగేవారు అనారోగ్యాల బారిన పడే అవకాశం తక్కువని , టీని కనీసం వారానికి మూడుసార్లైనా ఆస్వాదించేవారు టీ వల్ల వచ్చే ప్రయోజనాలు పొందుతారు. బ్లాక్ టీ తో పోలిస్తే గ్రీన్ టీ బలమైన ప్రభావాన్ని చూపుతుందని చెపుతున్నారు. 50 సంవత్సరాల వయసున్న వ్యక్తి తరచూ టీ తాగడం వల్ల గుండె జబ్బు రాదని, ఎప్పుడూ టీ తాగని వారికంటే ఒక సంవత్సరం ఎక్కువ కాలం వీరే జీవిస్తారని అధ్యయనాలు తెలిపాయి. క్రమం తప్పకుండా టీ తాగేవారు ఆరోగ్యాన్ని ప్రోత్సహించే జీవనశైలిని అవలంభిస్తున్నారని ఇటలీలోని పెరుజియా యూనివర్శిటీలో పరిశోధకురాలు వెనెస్సా బియాంకోనీ తెలిపారు. రక్తపోటును తగ్గించే సామర్థ్యం ఉంది. కొన్ని మూలికా టీలు జీర్ణవ్యవస్థకు సహా ఔషధ విలువలకు ప్రసిద్ధి అని, ఇవి అన్నిప్రాంతాల్లో దొరకవని పరిశోధకులు చెబుతున్నారు.

# తక్షణమే రోగనిరోధకశక్తిని పెంచుకోండి!!

కరోనా మహమ్మారి నుంచి రక్షించుకోవాలంటే రోగనిరోధకశక్తిని పెంచుకోవడం ఒక్కటే మార్గం. ప్రతిరోజు ఏయే పదార్థాలు తీసుకుంటే ఏయే ప్రయోజనాలు అందుతాయో పరిశీలిద్దాం!

వెల్లుల్లి : కూరల్లో, పచ్చళ్లలో వచ్చే వెల్లుల్లి రెబ్బలను చాలామంది తినరు. ఇలా చేస్తే ఆరోగ్యాన్నీ వదిలేసినట్లే. వెల్లుల్లి యాంటీ ఆక్సిడెంట్లను కలిగి ఉంటుంది. జీర్ణాశయంలో ఏర్పడే పుండ్లు, క్యాన్సర్‌కు కారణమయ్యే కణాలను సమర్థవంతంగా ఎదుర్కొంటుంది.

బాదం : ఇది వ్యాధినిరోధక శక్తి తగ్గకుండా కాపాడుతుంది. బాదంలో బి విటమిన్లు ఒత్తిడి, ఆందోళన వంటి ప్రభావాల నుంచి బయటపడడానికి సహాయపడతాయి. బాదంలో విటమిన్ ఇ సమృద్ధిగా లభిస్తుంది.స్వీట్ పొటాటో : చిలకడదుంప, గెనిసి గడ్డ, రత్నపురి గడ్డగా పిలిచే దీంట్లో బీటా కెరోటిన్లు ఉంటాయి. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్స్ కణాల నుంచి ఎదురయ్యే అనర్థాలను తొలగిస్తాయి. వృద్ధాప్య ఛాయలను తగ్గించే విటమిన్ 'ఎ' దండిగా ఉంటుంది.

పెరుగు : రోజూ కప్పు పెరుగు తింటే తరచూ జలుబు బారినపడే అవకాశాలు తగ్గుతాయి. జబ్బులతో పోరాడేందుకు రోగనిరోధకశక్తిని ప్రేరేపిస్తుందని తాజా అధ్యయనాల్లో వెల్లడైంది. ఇందులో విటమిన్ డి ఉంటుంది. ఇది జలుబు, ఫ్లూ వంటి సమస్యను నివారిస్తుంది.పాలకూర : ఇందులో ఫొలేట్ దండిగా ఉంటుంది. పాలకూరలో పీచు పదార్థం సమృద్ధిగా లభిస్తుంది. అంతేకాకుండా విటమిన్ సి వంటి యాంటీ ఆక్సిడెంట్స్ లభిస్తాయి. ఇది శరీరంలో కొత్త కణాల ఉత్పత్తిలో పాలుపంచుకుంటుంది.

పుచ్చకాయ : నోరూరించే పుచ్చకాయలో గ్లూటాథియోన్ అనే శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా లభిస్తాయి. ఇది శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచి ఇన్‌ఫెక్షన్లు, జబ్బుల బారిన పడకుండా కాపాడుతుంది.మాంసాహారం : స్కిన్ చికెన్, చేపలు, గుడ్డులో తెల్లసొన వంటి వాటిలో ప్రొటీన్ ఎక్కువగా ఉంటుంది. వీటిని ఎక్కువగా తీసుకుంటే మంచిది. ఇవే కాకుండా సిట్రస్ జాతి పండ్లు నిమ్మకాయ, ఆరెంజ్, కాలీఫ్లవర్, క్యారెట్, పుట్టగొడుగులు, ఓట్స్, ఉల్లిగడ్డలు, పసుపు వంటి ఆహార పదార్థాలూ మన శరీరంలో రోగ నిరోధకశక్తిని పెంచడానికి సహాయపడతాయి.



# ఈ లక్షణాలు కనుక మీలో కనిపిస్తే ప్రెగ్నెన్సీ కన్ఫామ్ అయినట్లేనట..



ఎంతో మంది ఆడవాళ్లు పెళ్లయిన తర్వాత ఎక్కువగా ఆలోచించేది.. అమ్మ అని ఎప్పుడు పిలిపించుకుంటామా అని.. అమ్మ అవడం అనేది ఒక అద్భుతం.. అయితే మహిళల్లో గర్భం దాల్చేటప్పుడు చాలా మందికి ప్రెగ్నెన్సీలో కొన్ని లక్షణాలు కనిపిస్తాయట. వీటిని చూసే ప్రెగ్నెన్సీ అని కన్ఫర్మ్ చేసుకోవచ్చు అంటున్నారు నిపుణులు.. అయితే ఆ లక్షణాలు ఏమిటి.. అనేది ఇప్పుడు తెలుసుకుందాం.. సాధారణంగా ప్రతి నెల ఖచ్చితంగా రావాల్సిన పీరియడ్ మిస్ అవ్వగానే డౌట్ వస్తుంది. మార్నింగ్ కూడా సిక్నెస్ మొదలవగానే కన్ఫర్మ్ అవుతుంది. వీటిని ఫస్ట్ సైన్స్ ఆఫ్ ప్రెగ్నెన్సీ అని అంటారు. ఇక ఇవే కాకుండా ఇంకా కొన్ని లక్షణాలు కూడా ఉన్నాయి. అవి ప్రెగ్నెన్సీ మొదటి రోజుల్లోనే కనపడడం సహజం. మీరు ప్రెగ్నెంట్ ఏమో అని మీకు అనుమానంగా ఉంటే మీకు కూడా ఈ లక్షణాలు ఉన్నాయో లేదో చెక్ చేసుకోండి. కానీ అందరికీ ఈ లక్షణాలు ఉంటాయన్న రూలేమీ లేదు. ఒక్కొక్కరి శరీర తత్వాన్ని బట్టి ఒక్కొక్కరికి ఒక్కో లాగా అనిపించడం సహజం.. అయితే ఏది ఏమైనా ఇలాంటివి కూడా ప్రెగ్నెన్సీ కన్ఫామ్ అని చెప్పడానికి కొన్ని రకాల లక్షణాలు అని, వీటిని కూడా తెలుసుకుని ఉండడం ఎప్పటికైనా మంచిదే కదా..

మొదటగా ఎక్కువసార్లు టాయిలెట్ కి వెళ్లాల్సిన అవసరం ఉంటుంది. ఇందుకు కారణం యుటెరస్ బ్లాడర్ మీద ఒత్తిడి పెట్టడం వల్ల ఇలా జరుగుతుంది. ఇక యుటెరస్ సైజు పెరిగే కొద్దీ సమస్య కూడా పెరుగుతుంది. అలాగే ప్రెగ్నెన్సీ మొదట్లో వజైనల్ డిశ్చార్జ్ కూడా కామనే. కానీ మొదటి మూడు నెలల్లో చాలామందికి ఎల్లో అలాగే వైట్ కలర్ లో డిశ్చార్జ్ అవుతుంది. ఇది హార్మోన్ అసమతుల్యత వల్ల జరుగుతుంది. ఇక శరీర ఉష్ణోగ్రత కూడా కొద్దిగా ఎక్కువగానే ఉంటుంది. అంటే అటు జ్వరం వచ్చిన అంత కాకపోయినా, తాకితే వేడిగా అనిపించవచ్చు. అయితే అందరికీ ఇలా జరగక పోవచ్చు కానీ జరిగినా కంగారు పడవలసినంత అవసరం అయితే ఏమీ లేదు.. ఇక ప్రెగ్నెన్సీ వస్తుందన్న టైం లో ఎక్కువగా తలనొప్పి నుండి పీరియడ్స్ టైం లో వచ్చే క్రాంప్స్ వరకు రకరకాలుగా అనిపిస్తూ ఉంటుంది. ఇది హార్మోనల్ చేంజ్ వల్ల అబ్డామినల్ క్రాపింగ్ ను కూడా ఎక్స్పీరియన్స్ చేయవచ్చు. ఇక కళ్ళు తిరగడం, నీరసంగా అనిపించడం వంటివి కూడా ప్రెగ్నెన్సీ లో కనిపించవచ్చు.. నీరసం అనేది మొదటి నెల నుండి నెలలు నిండే వరకు కూడా అవకాశాలు ఉన్నాయి.. మొదటి రోజుల్లో కొద్దిగా స్పాటింగ్ కూడా కనిపించవచ్చు. ఇందులో గర్భం పోయిందేమో అన్న ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. దీనిని ఇంప్లాంటేషన్ బ్లీడింగ్ అంటారు. ఇలా ఎందుకు జరుగుతుందంటే ఫర్టిలైజర్ ఎగ్ యుటెరస్ లైనింగ్ కు అతుకున్నప్పుడు ఒక్కోసారి ఇలా జరగవచ్చు. ఇక రోజుల తరబడి అలాగే ఉంటే ఖచ్చితంగా డాక్టర్ ను కలవాల్సి ఉంటుంది..

# వేసవి తాపాన్ని తగ్గించే సబ్జా గింజలు



బయటకు వెళ్లాలంటే భయం వేస్తోంది. ఇంట్లో ఉంటే ఒకటే ఉక్క పోత. ఎన్ని నీళ్లు తాగిన దాహం తీరండం లేదు. ఎండల్లో తిరిగేవారికే కాక నీడపట్టున ఉన్నవారు కూడా దాహానికి గురవుతుంటారు. దాహం అనేది అసలు శరీరంలో నీటి శాతం తగ్గినపుడు జరుగుతుంది. ఆ సమయంలో మంచినీళ్లకు బదులు కూల్‌డ్రింకులు, ఎనర్జీ డ్రింకుల వైపు మనసు మరులుతుంది. అలాంటి వంటివి తాగితే సైడ్ ఎఫెక్ట్స్ చాలా ఉంటాయి. వాటి బదులు సబ్జా గింజల్ని తాగితే అన్నీ ప్రయోజనాలే. ఇంట్లో, ఆఫీస్‌లో, ప్రయాణాల్లో ఉన్నప్పుడు... ఎప్పుడైనా సరే... దాహం తీర్చడంలో సబ్జా గింజలు అద్భుతంగా పనిచేస్తాయి. వేసవి తాపాన్ని తగ్గించే సబ్జా గింజల గురించి మన "లైఫ్ స్టైల్" లో తెలుసుకుందాంసబ్జా గింజలకు నీరు తగలగానే 10 రెట్లు లావుగా తయారయ్యి జెల్ లా తయారవుతుంది. వేసవి తాపాన్ని తగ్గించుకోవడానికి సబ్జా గింజల పానీయం బాగా ఉపయోగపడుతుంది. సబ్జా గింజలు శరీరాన్ని చల్లబరుస్తాయి. సబ్జా గింజలను రోజుకు మూడు, నాలుగుసార్లు వేసవిలో తీసుకుంటే వడదెబ్బ నుంచి శరీరాన్ని కాపాడుకోవచ్చు. అందువల్ల చాలామంది సబ్జా గింజలను నిమ్మకాయి నీరు , షర్బత్, మిల్క్‌షేక్‌ల వంటి రిఫ్రెష్ డ్రింక్స్‌లలో వేసుకుని తీసుకుంటారు..సబ్జా గింజల్లో పీచు ఎక్కువగా ఉండటం వల్ల మలబద్ధకం సమస్య నుంచి బయటపడొచ్చు. రోజూ పడుకునే ముందు ఒక గ్లాసు సబ్జా గింజల పానీయం తాగితే మలబద్ధక సమస్య ఉండదు.అంతేకాకుండా శరీరంలో ఉన్న వ్యర్థాలు కూడా బయటికి వెళ్లిపోతాయి. రక్తం శుద్ధి అవుతుంది. జీర్ణ సంబంధ సమస్యలైన కడుపు మంట, ఉబ్బరం, అసిడిటీ, అజీర్తి వంటి సమస్యలు తొలగిపోతాయి. సబ్జా గింజలను నూరి కొబ్బరి నూనెలో చేసి, ప్రభావిత ప్రాంతాలపై రాయడం వల్ల తామర, సోరియాసిస్ వంటి అనేక చర్మ వ్యాధుల చికిత్సకు సహాయపడుతుంది.సబ్జా గింజలను నానబెట్టకుండా, నూరి ఒక కప్పు కొబ్బరి నూనెలో వేసి, కొన్ని నిమిషాలు పాటు వేడి చేసి అప్లై చేయండి.బాసిల్ గింజలను క్రమం తప్పకుండా తినడం వల్ల మీ శరీరంలో కొల్లాజెన్ స్రవిస్తుంది, ఇది చర్మం దెబ్బతిన్నప్పుడు కొత్త చర్మ కణాలను ఏర్పరుస్తుంది. సబ్జా గింజల్లో ఐరన్, విటమిన్ కె, ప్రోటీన్ ఉన్నాయి. ఇవి పొడవాటి, జుట్టుని బలంగా చేయడంలో తోడ్పడుతుంది. ప్రోటీన్, ఐరన్ కూడా జుట్టు పెరుగుదలను ప్రోత్సహిస్తుంది. జుట్టు వాల్యూమ్‌ని పెంచుతుంది.చక్కెర వేయకుండా అలాగే సబ్జా గింజల నీటిని తాగితే మధుమేహం అదుపులోకి వస్తుంది. రక్తంలోని గ్లూకోజ్ స్థాయిలు తగ్గుతాయి.నానబెట్టిన సబ్జా గింజలను గ్లాసు పచ్చిపాలలో వేసుకొని, కొన్ని చుక్కల వెనిలా కలిపి తాగితే టైప్2 మధుమేహంతో బాధపడే వారికి ఉపశమనం కలుగుతుంది.సబ్జా గింజలలో యాంటిస్పాస్మోడిక్ ఉంటుంది. అంటే ఇవి స్పాస్మాటిక్ కండరాలలో ఉద్రిక్తతను తగ్గించి ఉపశమనం ఇస్తాయి. ఈ విధంగా దగ్గును నియంత్రించడంలో సాయపడుతుంది. ఇవి శరీరం యొక్క రోగనిరోధక శక్తిని బలపరుస్తాయి. వైసెనిన్, ఓరింటిన్, బీటా కెరోటిన్ వంటి ఫ్లేవనాయిడ్స్ శరీరం యొక్క రక్షణ వ్యవస్థను బలపరుస్తాయి. కేవలం శరీరం లోపలి భాగాన్నే కాక బయట భాగాన్ని కూడా కాపాడటంలో ఇవి బాగా పనిచేస్తాయి. ఎక్కడైనా దెబ్బలు తగిలినప్పుడు ఈ గింజల్ని బాగా నూరి నూనెతో కలిపి గాయాలు, పుండ్లపై రాసుకోవచ్చు, దీని వల్ల అవి త్వరగా తగ్గుతాయి. తలనొప్పి, మైగ్రేన్ లాంటి సమస్యలు ఎదురైనప్పుడు ఈ గింజల్ని నీళ్లలో కలుపుకొని అవి ఉబ్బిన తర్వాత తాగి చూడండి, సమస్య తగ్గిపోవడమే కాదు.. మానసికంగా ప్రశాంతత కూడా మీ సొంతమవుతుంది. సమ్మర్లో సబ్జా గింజలను మన డ్రింక్స్ లో కలిపి తీసుకుంటే దాహం నుండి బయపడవచ్చు.

# ఈ పచ్చడి తింటే కలిగే ప్రయోజనాలు తెలుసుకోండి....



మామిడికాయను కడిగి కాయను బాగా తుడిచి ముక్కలు కింద కొట్టి, మెంతి గుండ, కారం నూనె ఇలా కావలసిన పదార్థాలు తో కలిపి తయారు చేసుకొని తింటే రుచి అద్భుతంగా ఉంటుంది. ఎన్ని ఏళ్లు అలా వది లేసిన అవి పాడై పోకుండా ఉంటాయి ఈ పచ్చడి వల్ల ఇంకా లాభాలు ఉన్నాయి.ఇది ఆరోగ్యానికి చాలా మంచిది అని న్యూట్రిషనిస్ట్ చెప్పడం జరిగింది. ఇది బ్లోటింగ్ వంటి తగ్గించడం మాత్రమే కాకుండా ఇన్సులిన్ స్థాయిలను పెంచుతుంది. అలాగే కొవ్వు కూడా పూర్తిగా కరిగించడానికి ఉపయోగ పడుతుంది.పచ్చడి తీసుకోవడం వల్ల రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుంది అని నిపుణులు అంటున్నారు. ఇది పీహెచ్ లెవల్స్ ను తగ్గిస్తుంది మరియు ఇమ్యూనిటి ని పెంచుతుంది దీని కారణంగా చెడు బ్యాక్టీరియా ఉండడానికి వీలు అవ్వదు తద్వారా మీ రోగ నిరోధక శక్తి కూడా పెరుగుతుంది. ఈ పచ్చళ్ళు తీసుకోవడం వల్ల సరిగా డైజేషన్ కూడా అవుతుంది అయితే చాలా మంది రోటి లో కానీ రైస్ లో కానీ ఈ పచ్చడిని తీసుకోవడం మనం చూస్తూ ఉంటాం అయితే ఫైబర్ కలిగి ఉన్న రోటీ లేదా రైస్ లో ఈ పచ్చడిని తీసుకోవడం వల్ల జీర్ణం సరిగా అవుతుందని దీని వెనకాల ఉండే నిజం. కాబట్టి అరుగుదల సమస్యలు తొలగించుకోవడానికి కూడా పచ్చడి బాగా ఉపయోగ పడుతుంది. ఎప్పుడైనా డైజేషన్ సరిగ్గా అవ్వ లేదని మీకు అనిపిస్తే కొద్దిగా పచ్చడి తీసుకుంటే కూడా బాగుంటుంది. కాబట్టి మీరు ఈ పచ్చళ్ళు తీసుకోవడం వల్ల లాభం కూడా పొందొచ్చు.దీనితో మీ జీర్ణ సమస్యలు తగ్గి పోతాయి. పైగా మంచిగా జీర్ణం అవ్వడానికి కూడా పచ్చడి బాగా ఉపయోగ పడుతుంది.మీ ఒంట్లో విటమిన్స్ తక్కువగా ఉంటే మీరు ఇంట్లో తయారు చేసిన ఈ పచ్చడి తింటే తప్పకుండా మీ ఇంట్లో విటమిన్ బి మరియు విటమిన్ డి3 ప్రొడక్షన్ జరుగుతుంది. ఈ పచ్చడి తీసుకోవడం వల్ల ఈ విటమిన్స్ ఒంట్లో చేరడానికి ప్రోత్సాహకరంగా ఉంటుంది కనుక విటమిన్స్ పొందడానికి మీరు పచ్చడిని ఉపయోగించ వచ్చు.పచ్చళ్ళు తీసుకోవడం వల్ల మనకి అవసరమైన ఎ 12 మరియు విటమిన్ డి 3 ప్రొడక్షన్ జరుగుతుంది

# ఈ అలవాట్లు మానుకోండి



జీవితం హాయిగా ప్రశాంతంగా గడవాలంటే కొన్ని మంచి అలవాట్లు ఉండాలని అందరూ చెబుతూ ఉంటారు. పొద్దున్నే లేవడం, రెగ్యులర్‌గా వ్యాయామం చేయడం, సమతులాహారం తీసుకోవడం వంటివి ఎంతో మేలు చేస్తాయి. అయితే వీటితో పాటూ కొన్ని అలవాట్లని వదుల్చుకోవాలి. అప్పుడే మంచి అలవాట్లు చేసుకున్న ఫలితం పూర్తిగా కనపడుతుంది. మరి వదిలేసే ఆ అలవాట్లేమిటో చూసేద్దామా..కుదరకపోతే నో చెప్పండి

మీరు చేసే పనులే కాక... ఇంట్లో ఆఫీసులో కూడా మీ మీద ఎక్కువ పనులు పడిపోతున్నాయా? దీనికి కారణం మీరు నో చెప్పలేకపోవడమా అని ఓ నిమిషం ఆలోచించండి. నో చెప్తే అవతలి వారు హర్ట్ అవుతారేమో అన్న ఆలోచనతో వారు మీ మీద తోసేసిన పనికి యస్ చెప్పకండి. మీ పనులు పక్కకి పోతాయి, మీకు ఒత్తిడి ఎక్కువైపోతుంది. అలాగే మీకు నచ్చకపోయినా కొన్ని విషయాలు యాక్సెప్ట్ చేస్తూ ఉన్నా కూడా మీ ప్రయారిటీస్ పక్కకి వెళ్ళిపోతాయి. ప్రతీదీ నా ఇష్ట ప్రకారమే చేస్తాను అనడం ఎంత అసమంజసంగా ఉంటుందో, ప్రతీదీ ఇంకొకరి ఇష్ట ప్రకారం చేయడం కూడా అంతే అసమంజసంగా ఉంటుందని గుర్తు పెట్టుకోండి.మనిషి సంఘ జీవి. ఒకరి మీద ఒకరు పరస్పరం ఆధార పడకుండా మనిషి జీవించలేడు. అలాగే ఒకరి సహాయం కూడా ఇంకొకరికి అవసరం. మీకు సహాయం అవసరమైనప్పుడు అడగటానికి సందేహించకండి. మీ ఫ్రెండ్స్, ఫ్యామిలీ సహాయంతో మీ సమస్యలని ఎదుర్కోండి. మీరు ఒంటరి కాదు, అది గమనించండి. మీరు ఇంకొకరికి సహాయం చేసే ఉంటారు కదా, మీకు అవసరమైనప్పుడు మీరు మరొకరి సహాయం అడగడం, తీసుకోవడం సహజంగా జరిగే విషయాలే. వాటికి ఫీల్ అవ్వకండి.

మీ శక్తి మీకు ఎంతో విలువైనది. దాన్ని ఏ విషయాల్లో ఎవరి మీద ఖర్చు పెట్టాలో జాగ్రత్తగా ఆలోచించుకోండి. మిమ్మల్ని నెగటివ్‌గా ఇంఫ్లుయెన్స్ చేసే వారి మీద మీ ఎనర్జీని వినియోగించకండి. వారు సంతోషంగా ఉండి పక్క వారి సంతోషాన్ని కోరుకునే వారి సమక్షంలో ఉండండి. మీ జీవితం బాగుండాలని వారు మనస్ఫూర్తిగా కోరుకుంటారు. అందుకు వారు చేయగలిగిన సాయం ఏమైనా ఉంటే వెంటనే చేస్తారు. అన్నింటి కన్నా ముందు మిమ్మల్ని ఎంకరేజ్ చేస్తారు.అతి ఎప్పటికీ అనర్థమే అనేది సోషల్ మీడియా వాడకం విషయంలో బాగా పని చేస్తుంది. సోషల్ మీడియా ద్వారానే మనం ఎంతో మందితో కనెక్ట్ అవుతున్నాం, విషయాల మీద భిన్నాభిప్రాయాలు తెలుసుకుంటున్నాం.

ఇదంతా మంచిదే, కానీ ఇది మితి మీరితేనే ప్రమాదం, సోషల్ మీడియాలో ఎక్కువసేపు గడపడం వల్ల మనకి తెలియకుండానే మనలో కొన్ని మార్పులు జరిగిపోతాయని, అవి మన మానసిక శారీరక ఆరోగ్యానికి అంత మంచివి కావనీ నిపుణులు అంటున్నారు. పోటీ ఆరోగ్యకరమే కానీ పోలిక అనారోగ్యకరం. మీరు మీరే, మీలా ఇంకొకరు ఉండరు. కాబట్టి మీ జీవితాన్ని ఇంకొకరి జీవితంతో పోల్చుకోవడం అనవసరం. అదీ కాక ప్రతి ఒక్కరి జీవితంలోనూ వారికే పరిమితమైన, వారికే ప్రత్యేకమైన సుఖ దుఃఖాలూ, లాభ నష్టాలూ ఉంటాయి. మనకి కనిపించడంలేదు కాబట్టి వారికి అవి లేవని అనుకోకూడదు. మీ ఆలోచనలనీ, మీ శక్తి యుక్తులనీ మీరు ఇంకా చక్కగా జీవించడానికి వినియోగించుకోండి.

ఇవాళ అంత ఉత్సాహంగా లేదు.. రేపెలాగా ఆదివారమే కాబట్టి సోమవారం నించీ ఈ పని మొదలు పెడదాం వంటి వాయిదాలు మనని ముందుకు సాగనీయవు. ఏ పనైనా మొదలు పెట్టే వరకే భయంగా ఉంటుంది. మొదలు పెట్టిన తర్వాత ఇంత చిన్న దాని కోసమా మనం అంత ఆలోచించాం అనిపిస్తుంది. ఎవరినో కాదు మనని మనమే. మన ఆరోగ్యం గురించి ఆలోచించకపోవడం, సెల్ఫ్ కేర్ లేకపోవడం, ఒత్తిడి తట్టుకోలేక కొన్ని వ్యసనాలు అలవాటు చేసుకోవడం వంటివన్నీ మనని మనం నిర్లక్ష్యం చేసుకోవడం కిందకే వస్తాయి. ఈ అలవాట్లకి ఎంత త్వరగా దూరమైతే అంత మంచిది.టీవీ సీరియల్స్ అయితేనేమి, సినిమాలైతేనేమి మీ విలువైన సమయాన్ని వీటి మీద మరీ ఎక్కువగా ఖర్చు పెట్టకండి. వినోదం అవసరమే కానీ, మీ ఇతర పనులనీ, ఫ్యామిలీతో మీరు గడిపే సమయాన్నీ పక్కన పెట్టేసేంత అవసరం కాదు. వీటి మీద మీరు గడిపే సమయాన్ని ఇంకా ప్రొడక్టివ్‌గా గడపవచ్చేమో చూడండి. కంఫర్ట్ జోన్ ఎంత కంఫర్టబుల్‌గా ఉన్నా కొంత కాలం తర్వాత సఫొకేటింగ్‌గా కూడా మారే ప్రమాదం ఉంది. అందరికీ ఇలా జరుగుతుందని చెప్పలేం కానీ, కొంత మంది ఆ కంఫర్ట్ జోన్‌లో నుండి బయటకి రావడాన్ని ఇష్టపడుతూ ఉంటారు. అందుకే కొత్తది ట్రై చేయడానికి తయారుగా ఉండండి. అదే సమయంలో దాని వల్ల ఏవైనా అనుకోని ప్రాబ్లమ్స్ వస్తే ఎదుర్కోవడానికి తగినంత సపోర్ట్ సిస్టమ్‌ని కూడా ఏర్పాటు చేసుకోండి.

# అబద్ధానికి అడ్డుకట్ట వేయండి...

ముద్దు ముద్దు మాటలతో మురిపించే చిన్నారులు... ఒక్కోసారి అలవోకగా అబద్ధాలు చెప్పేస్తుంటారు. అందుకు కొన్నిసార్లు కారణాలు ఉండకపోవచ్చు. ఇంకొన్నిసార్లు భయానికి, సరదాకో కూడా చెబుతూ ఉండి ఉండొచ్చు. అవి అలవాటుగా మారకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. భయాన్ని పోగొట్టండి: సాధారణంగా పిల్లలు చెప్పే అబద్ధాల్లో భయంతో చెప్పేవే ఎక్కువ ఉంటాయి. తాము చేసిన పొరపాటుని గుర్తిస్తే...తిడతారేమోననే ఆందోళనే ఇందుకు కారణం. వీలైనంతవరకూ వారు చెప్పేది పూర్తిగా విన్నాకే నిర్ణయం తీసుకోండి. చేసిన తప్పును నిజాయతీగా ఒప్పుకొంటే దండించమనే భరోసా ఇవ్వాలి. అప్పుడే వారు నిజం చెప్పడానికి వెనుకాడరు. సరదాకే చెబుతోంటే...: వారి తీరుని చిన్నప్పుడే సరిదిద్దాలి. లేదంటే...కొన్నిసార్లు అవి ప్రమాదాలకూ కారణం కావొచ్చు. ఏ సందర్భంలోనైనా భయపడకుండా నిజం చెబితే చిన్నచిన్న బహుమతులు ఇచ్చి ప్రోత్సహించాలి.